నం: 6322

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS




# ఆంధ్రపత్రిక

Regd H. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 54, సంచిక 39

విజయవాడ, బుధవారం 10 5-1967 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు: 12 పైసలు

# రాష్ట్రపతిగా జాకిర్ హుస్సేన్ ఎన్నిక: 107273 ఓట్ల మెజారిటీ

## ప్రతిపక్షాల అభ్యర్థి కోకా సుబ్బారావుకు 363971, డా॥ జాకిర్ హుస్సేన్ కు 471244 ఓట్లు లభ్యం

### బెంగాల్ పంజాబ్ యు.పి. సహా 11 రాష్ట్రాల్లో కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థికి మెజారిటీ: పార్లమెంటు ఓట్లలో 97 వేల ఓట్ల ఆధిక్యత

### ఆంధ్ర కాంగ్రెస్ సభ్యులు 15 మంది ప్రత్యర్థికి ఓటువేసిన సూచన

న్యూఢిల్లీ, మే 9:

భారత రాష్ట్రపతి పదవికి జరిగిన పోటీలో డాక్టర్ జకీర్ హుస్సేన్ ఘన విజయం సాధించారు. ఓట్ల లెక్కింపు నేటి మధ్యాహ్నం రెండు గంటలకు ముగిసింది. డాక్టర్ హుస్సేన్‌కు తన ప్రధాన ప్రత్యర్థి శ్రీ కోకా సుబ్బారావుపై 107,273 ఓట్ల మెజారిటీ లభించింది.

దీనిలో ఒక్క పార్లమెంటులోనే డాక్టర్ హుస్సేన్ 97 వేల ఓట్ల మెజారిటి సాధించారు. ఈ ఎన్నికలో కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా డాక్టర్ జకీర్ హుస్సేన్, ఏడు ప్రతిపక్ష పార్టీల తరపున అభ్యర్థిగా భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు మరి 15 మంది అభ్యర్థులు పోటీ చేశారు.

డాక్టర్ హుస్సేన్‌కు ఆంధ్రప్రదేశ్‌లో 150 ఓట్లు రాగా, శ్రీ సుబ్బారావుకు 132 ఓట్లు లభించాయి. ఆంధ్రలో ఒక్కొక్క ఓటు విలువ 125. గుజరాత్, హర్యానా, నాగభూమి, కాశ్మీర్, అస్సాం, మైసూరు, మహారాష్ట్ర, పంజాబ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, మధ్య ప్రదేశ్‌లలో డాక్టర్ హుస్సేన్‌కు మెజారిటీ ఓట్లు లభించగా, మద్రాసు, కేరళ, ఒరిస్సాలలో శ్రీ కోకా సుబ్బారావుకు అధిక్య మెజారిటీ ఓట్లు లభించాయి. ఉత్తర ప్రదేశ్‌లో ఉభయ పక్షాలకు దాదాపు సమానంగా ఓట్లు వచ్చాయి. కాంగ్రెసుకి బలమైన మెజారిటీ వచ్చింది.

ఒక్క ఆంధ్రమినహా తతిమ్మా రాష్ట్రాలలోనూ ఎక్కడా కాంగ్రెసు ఓటు చీలిపోయిన జాడలేదు. ఆంధ్రలో 15 మంది కాంగ్రెసు సభ్యులు ప్రత్యర్థి సుబ్బారావుకు ఓటు చేసినట్లు, భావిస్తున్నారు. అలాగే పంజాబ్, బెంగాల్‌లో ప్రతిపక్ష సభ్యులు కొందరు జాకిర్ హుస్సేన్‌కు ఓటు వేశారు.

పార్లమెంటు ఉభయ సభలలోనూ డాక్టర్ హుస్సేన్‌కు 447 మంది సభ్యులు ఓటు చేయగా శ్రీ సుబ్బారావుకు, అనుకూలంగా 278 మంది ఓటు చేశారు. ఒక్కొక్క ఓటు విలువ 576.

ఒక్క పార్లమెంటు ఓట్లు ద్వారానే డాక్టర్ హుస్సేన్‌కు 97 వేల ఓట్ల మెజారిటి లభించింది.

డాక్టర్ హుస్సేన్‌కు ఆయన ఘన విజయం సాధించిన వార్తను తెలియజేసిన దానికి కాంగ్రెసు పార్టీ వారు పోటుచేసిన సమయంలో డాక్టర్ హుస్సేన్ తన భవనంలో నిద్రపోతున్నారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో రాష్ట్రపతి ఎన్నిక పోలింగులో డాక్టర్ జాకీర్ హుస్సేన్‌కు 150 ఓట్లు గా. శ్రీ సుబ్బారావుకు 132 ఓట్లు లభించాయి.

మద్రాసు రాష్ట్రంలో డాక్టర్ జాకీర్ హుస్సేన్‌పై శ్రీ సుబ్బారావుకు 119 ఓట్ల మెజారిటి లభించింది. శ్రీ సుబ్బారావుకు 169 ఓట్లు రాగా, డాక్టర్ జాకీర్ హుస్సేన్‌కు 144 ఓట్లు వచ్చాయి. ఓటు విలువ 144 అని తొలుత ఓట్లు లెక్కించిన ప్రకటించారు.

హర్యానాలో శ్రీ సుబ్బారావుకు కాంగ్రెసు అభ్యర్థిపై ఏడు ఓట్ల మాత్రమే మెజారిటి లభించింది. శ్రీ సుబ్బారావుకు 43 ఓట్లు, డాక్టర్ హుస్సేన్‌కు 36 ఓట్లు వచ్చాయి. ఇక్కడ ఓటు విలువ 14.

ఇక ఒరిస్సాలో శ్రీ సుబ్బారావుకు డాక్టర్ హుస్సేన్ కంటే 76 ఓట్ల మెజారిటి వచ్చింది. శ్రీ సుబ్బారావుకు 105 ఓట్లు రాగా, డాక్టర్ హుస్సేన్‌కు 29 ఓట్లు వచ్చాయి. ఇక్కడ ఓటు విలువ 125.

నాగభూమి ఎన్నికల ఫలితాలు ప్రతివారిని ఆశ్చర్య చకితులను చేశాయి. ఇక్కడ డాక్టర్ హుస్సేన్‌కు వున్న మొత్తం ఓట్లు అనగా 40 ఓట్లు వచ్చాయి. శ్రీ సుబ్బారావుకు ఒక్క ఓటుకూడా దక్కలేదు ఇక్కడ ఓటు విలువ ఎనిది.

### ఉత్తర ప్రదేశ్‌లో తీవ్రమైన పోటీ

దేశం మొత్తంమీద ఈ ఎన్నికలో కాంగ్రెసు, ప్రతిపక్షాలకు తీవ్రమైన పోటీ జరిగింది. డాక్టర్ హుస్సేన్‌కు 210 ఓట్లు రాగా, శ్రీ సుబ్బారావుకు 209 ఓట్లు లభించాయి. ఈ రాష్ట్రంలో ఒక్కొక్క ఓటు విలువ 174.

ఓటింగులో శ్రీ సుబ్బారావుకే మెజారిటి లభించింది. ఆయనకు 172 ఓట్లు రాగా, డాక్టర్ జకీర్ హుస్సేన్‌కు 141 ఓట్లు వచ్చాయి. అనగా శ్రీ సుబ్బారావు 3 ఓట్ల మెజారిటి సాధించారన్నమాట. ఇక్కడి ఓటు విలువ 146. ఇక విగతా రాష్ట్రాలలో డాక్టర్ హుస్సేన్‌కు మెజారిటి లభించింది.

పశ్చిమబెంగాల్ డాక్టర్ హుస్సేన్‌కు

(మిగతా 4 వ పేజీలో)



రాష్ట్రపతిగా ఎన్నికైన డాక్టర్ జాకిర్ హుస్సేన్

### రాష్ట్రపతి: ప్రధాని అభినందన

న్యూఢిల్లీ, మే 9: రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ ఎన్నికైనట్లు ప్రకటన జరిగిన వెంటనే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ బయలుదేరి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ గృహానికి వెళ్ళి ఆయనకు అభినందించారు.

పెద్దఎత్తున అప్పటికే అక్కడ చేరి డాక్టర్ హుస్సేన్‌ను అభినందించారు. వీరిలో కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు, వివిధ రాష్ట్రాల నాయకులు వున్నారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ కూడా టెలిఫోన్‌లో డాక్టర్ జకీర్ హుస్సేన్‌ను అభినందించారు. రాష్ట్రపతి కార్యదర్శి, సైనిక కార్యదర్శి కూడా డాక్టర్ జకీర్ హుస్సేన్ గృహానికి వెళ్ళి అభినందనలు తెలియజేశారు.

(మిగతా 3 వ పేజీలో)

### రాష్ట్రపతి బాధ్యతలు

## ప్రస్తుత పరిస్థితిలో రాష్ట్రపతి బాధ్యతలు

### పూర్వంకంటే భారవంతం: జకీర్ హుస్సేన్ అభిప్రాయం

న్యూఢిల్లీ, మే 9: రాష్ట్రపతి బాధ్యత లప్పుడు ఇంకా అధికం కావచ్చు అని రాష్ట్రపతి పదవికి జరిగిన ఎన్నిక ఫలితం వెలువడిన వెంటనే నేడు జకీర్ హుస్సేన్ ప్రకటించారు.

భవిష్యత్తులో రాష్ట్రపతి బాధ్యతల గురించి మీ అభిప్రాయమేమిటి? అని ఆలిండియా రేడియోవారిచ్చిన ఇంటర్వ్యూలో డాక్టర్ జకీర్‌హుస్సేన్‌ను ప్రశ్నించటం జరిగింది. పూర్వంకంటె ఇప్పుడు ఇంకా బరువైన బాధ్యతలతో కూడా కొని ఉండదా అని కూడా ఆయనను ప్రశ్నించారు.

రాష్ట్రపతి బాధ్యతలు ఏ సమయంలోను తేలిక అయి ఉండలేవు అని నేను భావించాను అన్నారు డాక్టర్ జకీర్‌హుసేన్. ఇప్పుడింకా ఆ బాధ్యతలు ఎక్కువ భారం అయినవి కావచ్చు, నేను ఇంకా అనిచూడాలి అన్నారు.

"నేను ఎన్నిక, కొన్ని ఆదర్శాలకు మాత్రం కాక విజయమని అనటం జరిగింది. ఒక వ్యక్తి గెలుపు అనే విషయంకంటె కొన్ని ఆదర్శాలకు విజయం అవుతుందని అన్నారు. దీని గురించి మీరేమైనా వ్యాఖ్యానిస్తారా?"

(మిగతా 3 వ పేజీలో

### సుబ్బారావు అభినందనలు

విజయవాడ, మే 9. భారత రాష్ట్రపతిగా ఎన్నికైనందుకు డా. జకీర్ హుసెన్‌ను అభినందిస్తూ శ్రీ కోకా సుబ్బారావు స్వోక్తి సందేశం పంపారు. తమ పదవి నిర్వహణలో డా. హుస్సేన్ విజయవంతం కావాలని కూడా శ్రీ సుబ్బారావు తమ సందేశంలో ఆకాంక్షించారు.

ఢిల్లీనుండి నేటి ఉదయం శ్రీ సుబ్బారావు రైలులో ఇక్కడికు వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆ సమయంలో ఆయనను పత్రికా విలేకరులు కలుసుకున్నారు.

వోటింగ్ వివరాలను ఆయన పరిశీలించిన అనంతరం ఈ క్రింది పత్రికా ప్రకటనను చేశారు.

"ఈ ఎన్నికలను దేశంలో ప్రజాస్వామ్య శక్తులు బలపడగలవని నేను ఆశిస్తున్నాను. నేను హృదయపూర్వకంగా డాక్టర్ హుస్సేన్‌ను అభినందిస్తున్నాను. భారత రాష్ట్రపతిగా ఆయన తమ విధులను జయప్రదంగా నిర్వహించగలరని నేను ఆశిస్తున్నాను."

"ఈ ఎన్నికలో ప్రజా ప్రతినిధులుగా తమ వోటును వినియోగించిన వారికి నాదే నేను కృతజ్ఞత తెలుపుతున్నాను. రాష్ట్రపతి ఎన్నిక విషయంలో అత్యంత విలువైన వార్తలు అందించిన పత్రికలకు నేను వారి కృతజ్ఞత".

నేటి రాత్రి తాను వెంకటగిరి బయలుదేరి వెళ్ళనున్నానని, అక్కడినుండి మే 15వ తేదీన తాను ఉదయంలోపల వస్తానని శ్రీ సుబ్బారావు చెప్పారు.

## రాష్ట్రాలవారీగా ఓటింగు వివరాలు

భారత రాష్ట్రపతి పదవికి పోటీ పడిన కాంగ్రెసు అభ్యర్థి డాక్టర్ జకీర్ హుస్సేన్‌కు — ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ కోకా సుబ్బారావుకు పార్లమెంటులోను, రాష్ట్రాలవారీగాను ఈ క్రింది విధంగా వోట్లు లభించాయి.

డాక్టర్ జకీర్ హుస్సేన్‌కు మొత్తం 471244 వోట్లు రాగా, శ్రీ సుబ్బారావుకు మొత్తం 363971 వోట్లు వచ్చాయి. పార్లమెంటులో డాక్టర్ హుస్సేన్‌కు 257,72 వోట్లు. రాష్ట్రాల శాసనసభలో 213772 వోట్లు లభించాయి. శ్రీ సుబ్బారావుకు పార్లమెంటులో 160128 వోట్లు, రాష్ట్రాల శాసనసభలో 203843 వోట్లు లభించాయి.

| రాష్ట్రం | డా. హుసేన్ | శ్రీ సుబ్బారావు | వోటు విలువ |
|---|---|---|---|
| పార్లమెంటు | 447 | 278 | 576 |
| ఆంధ్రప్రదేశ్ | 150 | 132 | 125 |
| మద్రాసు | 54 | 169 | 144 |
| గుజరాత్ | 96 | 71 | 123 |
| హర్యానా | 36 | 43 | 94 |
| ఒరిస్సా | 29 | 105 | 125 |
| నాగభూమి | 40 | — | 8 |
| జమ్ము కాశ్మీర్ | 62 | 9 | 59 |
| అస్సాం | 84 | 37 | 94 |
| మైసూరు | 133 | 81 | 101 |
| కేరళ | 30 | 89 | 127 |
| ఉత్తరప్రదేశ్ | 210 | 209 | 174 |
| మహారాష్ట్ర | 207 | 62 | 188 |
| పంజాబ్ | 55 | 43 | 107 |
| రాజస్థాన్ | 95 | 86 | 110 |
| బీహార్ | 141 | 172 | 146 |
| మధ్య ప్రదేశ్ | 160 | 125 | 100 |
| పశ్చిమ బంగాల్ | 137 | 118 | 125 |

### విజయవాడలో ఉష్ణోగత:

విజయవాడ, మే 9 - విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 104 డిగ్రీలు ఉన్నది.

## కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెసు వైముఖ్యం

### సైనిక పరిపాలన ప్రస్తావన ఖండన: కాంగ్రెసు కార్యవర్గం తీర్మానం

న్యూఢిల్లీ, మే 9

కేంద్రంలో జాతీయ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని లేదా సమ్మిశ్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని పేర్కొనే సూచనలను కాంగ్రెసు కార్యవర్గం నేడు తోసిపుచ్చింది.

ఈ ఉద్యమం రాజ్యాంగాన్ని కించపరచ్చుం. టారు.

కొన్ని మంది నాయకులు సైనిక పరిపాలన విషయమై బాధ్యతారహితంగా ప్రకటనలు చేయడం జరుగుతున్నది. మన సైన్యాలు దేశభక్తిగలవి రాజ్యాంగానికి బద్ధులు అని కాంగ్రెసు కార్యవర్గం పేర్కొన్నది. అప్పుడు వార్తలు అణచివేయడంవల్ల ఫిరాయింపు దోరణి దాటితేసిన అంశాలు గుర్తుంచుకోవాలి.

ప్రజాస్వామిక హక్కులను కప్పివేస్తున్నాయి. అందుచేత ఇలాంటి అవాంఛనీయమైన ధోరణులపట్ల దేశం జాగ్రత్తగా ఉండాలి. మన స్వాతంత్ర్య పరిరక్షణకు పనిచేసినవారు జాగ్రత్తగా ఉండాలని కాంగ్రెసు కార్యవర్గం పేర్కొన్నది. స్వాతంత్ర్యసమరంలోను, స్వాతంత్ర్య సమర పార్టీలలోను కాంగ్రెసు ప్రముఖపాత్రను నిర్వహించింది. సార్వభౌమాధికారాన్ని ప్రజలకు బదిలీ చేసింది. ఎన్నికల వోటింగ్ పద్ధతిపై శాసనసభలకు, పార్లమెంటుకు సభ్యులను ఎన్నుకోవడం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకోవడం ధైర్యంతోకూడిన పని. ప్రజల ప్రాథమిక హక్కులను రాజ్యాంగ రీత్యా పరిరక్షించడం జరిగింది. రాజ్యాంగాన్ని ప్రకటించుకున్నప్పటినుంచి శాంతియుతంగా న్యాయసమ్మతంగా నాలుగు సార్వత్రిక ఎన్నికలను జరుపుకొన్నందుకు దేశం గర్వించాలి. రాజ్యాంగాన్ని సార్థకమైనంత శక్తివంతంగా పని చేసేందుకు కాంగ్రెసు కృషిచేసింది. ప్రజాస్వామ్య సంస్థలన్నిటి రాజ్యనిర్మాణానికి కృషిచేసింది.

నాలుగవ సార్వత్రిక ఎన్నికల అనంతరం పార్లమెంటులో కాంగ్రెసుకు మెజారిటి లభించింది. అనేక రాష్ట్ర శాసనసభలలో కాంగ్రెసు మెజారిటి సంపాదించలేదు. ఆ రాష్ట్రాలలో కూడా అధికారానికి విరుద్ధమైన పరిస్థితి రాష్ట్రం లోపల ఏ పార్టీ కూడా మెజారిటి సంపాదించలేదు. పార్టీలలో కాంగ్రెసు సభ్యుల సంఖ్య అధికంగాఉన్నా, కాంగ్రెసేతర ప్రభుత్వాల ఏర్పాటుకు దారితీసేవిధంగా కాంగ్రెసుదూరంగా ఉంది.

విభిన్నమైన సిద్ధాంతాలుకల పార్టీల స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేవు.

కేంద్రంలో జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న సూచనను తోసిపుచ్చుతూ విస్తృతమైన మెజారిటి ఉన్నపార్టీకి ఇతర పార్టీలలో కలియవలసిన అవసరంలేదని కాంగ్రెసు కార్యవర్గం పేర్కొన్నది.

### లోక్‌సభకు కరణ్‌సింగ్ ఎన్నిక

జమ్మూ, మే 9: కేంద్ర పౌరయానశాఖ మంత్రి డాక్టర్ కరన్‌సింగ్ ఉధమ్‌పూర్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి జరిగిన ఉపఎన్నికలో లోక్‌సభకు ఎన్నికైనట్లు అధికారరీత్యా ప్రకటించబడింది.

పోటీకి నిలబడినవికైక వ్యక్తి ఇతడొక్కడొంటు సభ్యుడు అయిన శ్రీ దుర్గాదత్‌పై 248301 వోట్ల అధిక్యతతో డా. కరణ్‌సింగ్ గెలుపొందారు.

### "ఇదిమంచి పనికాదు"

రాజాజీ వ్యాఖ్య

మద్రాసు, మే 9: రాష్ట్రపతి ఎన్నిక ఫలితంపై వ్యాఖ్యానిస్తూ, స్వతంత్రపార్టీ స్థాపకులు శ్రీ సి. రాజగోపాలాచారి ఇలా అన్నారు:—

"ఢిల్లీలోని కాంగ్రెసు ప్రభుత్వం అభ్యర్థిగా పేర్కొనబడినవారు, రాష్ట్రపతిగా రావడం మంచిదికాదు. ఎన్నికల అనంతరం దేశంలో ప్రస్తుతం రూపొందిన సమష్టి రాజకీయ చిత్రంలో ఇది చక్కగా అమరదు."

"ఇప్పుడు వెలిసిన ఫలితం ముందుగా అందరికీ తెలిసి వున్నదే. ప్రధానమంత్రి, ఆమె సహచరులు పట్టుదలలో, ఉద్యమంగా, తీరు లేకుండా కొనసాగించిన ప్రచారంవల్ల మంత్రి నిర్మలూనికి రాదాచికి అవకాశమివ్వలేదు."

## "ఇది ఘన విజయం" బ్రహ్మానందరెడ్డి హర్షం

### రాజకీయ అవకాశవాదుల ఓటమిగా డాక్టర్ రాంసుభాగ్‌సింగ్ వ్యాఖ్య

హైదరాబాద్, మే 9:

రాష్ట్రపతి ఎన్నికలో డాక్టర్ జకీర్ హుసేన్ విజయం "మంచి విజయం" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ప్రకటించారు.

డాక్టర్ జాకీర్ హుస్సేన్‌కు నా హృదయపూర్వకమైన అభినందనాలు" అని కూడా యు. ఎన్. ఐ. విలేకరితో చెప్పారు.

రాష్ట్రపతి ఎన్నికలో కొందరు కాంగ్రెసు శాసనసభ్యులు ప్రతిపక్షాల అభ్యర్థికి వోటు చేయడాన్ని గురించి శ్రీ బ్రహ్మానందరెడ్డి వ్యాఖ్యానిస్తూ "ప్రాంతీయమైన, గ్రూపుకు సంబంధించిన భావాలు" దానికి కారణమని చెప్పారు.

ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలోని 283 మంది సభ్యులలోను 150 మంది డాక్టర్ జాకీర్ హుస్సేన్‌కు వోటు చేశారు. కాంగ్రెస్ పార్టీ బలం 165. ప్రతిపక్ష సభ్యులలో 25 మంది డాక్టర్ జాకీర్ హుస్సేన్‌ను సమర్థించినట్టు విశ్వసిస్తున్నారు. అంటే కాంగ్రెసు సభ్యులలో 30—40 మంది శ్రీ కోకా సుబ్బారావుకు వోటువేసి వుంటారని భావిస్తున్నారు. వీరిలో ఎనిమిదిమంది పార్టీకి అధికార పత్రానికి చెందినవారు కలరని అంచనా వేస్తున్నారు.

### శ్రీ కాకాని

విజయవాడ, మే 9: "స్వాతంత్ర్య సమర యోధుడు, గాంధీజీ ప్రియమిత్రుడు, శుద్ధమైన జాతీయవాది ముస్లిం, డాక్టర్ జకీర్ హుస్సేన్ రాష్ట్రపతిగా ఎన్నిక కావడం హర్షనీయం. ఆయన అఖండ విజయం దేశానికి లాభదాయకం" అని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం రాష్ట్రపతి ఎన్నిక ఫలితంపై వ్యాఖ్యానిస్తూ, నేడొక ప్రకటన చేశారు.

ఆంధ్ర కాంగ్రెసు శాసనసభ్యులు కొందరు క్రమశిక్షణగల పార్టీగాను, నిజాల దృక్పథం లోను వ్యవహరించడంకు తన విశ్వాసాన్ని కూడా శ్రీ కాకాని ఈ ప్రకటనలో వ్యక్తం చేశారు.

### శ్రీ రామానంద తీర్థ

ప్రముఖ జాతీయవాది స్వామి రామానంద తీర్థ డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఎన్నిక ఎంతో సముచితం. అర్హమైన వ్యక్తి, జాతీయ ప్రతినిధిగా వచ్చారు. ప్రజల ప్రాథమిక స్వత్వాల పరిరక్షణ విషయంలో ఆయనపై మనం పూర్తిగా విశ్వసించవచ్చు" అని ప్రకటించారు.

### డాక్టర్ రాం సుభాగ్‌సింగ్

రాష్ట్రపతిగా డాక్టర్ జాకీర్ హుస్సేన్ విజయం—"ప్రతిపక్షాల రూపంలో కేంద్రీకృతమైన రాజకీయ అవకాశవాదులపై దేశంలోని అభ్యుదయ శక్తులు సాధించిన మహత్తర విజయం" అని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి డాక్టర్ రాం సుభాగ్‌సింగ్ వ్యాఖ్యానించారు.

లోక్‌సభలో ప్రముఖ కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆర్.ఎస్.సంజయి డాక్టర్ జకీర్‌హుస్సేన్ గెలిచాడు" అని అంటూ ఇప్పుడు డాక్టర్ రాం మనోహర్‌లోహియా రాజీనామాను మేము కోరుతున్నాము" అని విలేకరులతో చెప్పారు.

## నదీ జలాల వివాదాలు సంఘ పరిశీలనాంశాలు

### రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించగలదని ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మే 9.

నదీజలాల వ్యవహారాన్ని విచారించడానికి కేంద్రప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని వేయడం విషయమై అప్పుడే తాము మెట్టి అభిప్రాయము వ్యక్తం చేయలేమనీ, ఇదివరకు పరిష్కారమైన సమస్యలుమళ్ళా లేకెత్తించడానికి అట్టి సంఘం నియామకం జరిగితే యీ విషయం తాము ఆలోచించవలసి వుంటుందనీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

రాష్ట్ర మంత్రులతోను ఇరిగేషన్ కమిషనర్ తదితరులతోను విచారించి ఈ విషయం చర్చకు రాగలదనే విషయమై ముఖ్యమంత్రి ఇలా పలుకులు చెప్పారు.

అసలు ఎలా కమిషన్ ప్రస్తావన వస్తుంది? ఎందుకు? తాము విచారించాలని నమ్మకం ఏమి? ఇప్పుడు వేసే కమిషన్ కేవలం రాయలసీమ కమిషన్‌లు వంటివి కావచ్చా? ప్రాంతాలు, రాష్ట్రాలు వున్నాయి నారని పరిశీలించవా? అందులో వుండేవారు ఎవరు? తగవులనుకున్నవి విచారించాలని వున్నారు ముఖ్యమంత్రి అన్నారు. కమిషన్ వేసి మంత్రి రాష్ట్ర మంత్రిమండలి కూడా యీ సంగతి ఆలోచించవలసి వుంటుందని చెప్పారు.

ఇక విద్యుచ్ఛక్తి గ్రిడ్ విషయం దక్షిణ రాష్ట్రాల మంత్రి ఉపసంఘంలో సమావేశం అయ్యే విషయం మీద స్పందిస్తూ తమ రాష్ట్రంలో ఇప్పటికే 4 పైచిలుకు సబ్‌స్టేషన్లు వున్నాయి. పక్క రాష్ట్రాలలో 12

(మిగతా 3 వ పేజీలో)

రు. 2.21 500 లిట్క్విజులు
1 నుండి 15 వరకు సంపబడిన మొత్తం
L16Q/Z No.16
Rs. 21,000
FIRST PRIZE Rs.11,000 | RUNNER-UP (UPTO 4 ERRORS) Rs.6500 | MINIQUIZ (UPTO 1 ERROR) Rs.3500
ఆఖరు ముగింపు తేదీ : 18—5—67
కొత్తగా విడుదలైన లిట్క్విజు పిక్చర్లు, వ్రాసినవారికి ఉచితంగా పంపబడును. Litquiz Private Ltd., Alankar; Balaram St.; Bombay-7. (మీపేరు, అడ్రసు ఇంగ్లీషులో పెద్ద అక్షరాలలో వ్రాయండి)

కలవ పారిశ్రామికులకు సువర్ణావకాశం
హెచ్.ఎం.సి.
సుగ బ్రాండ్ పొయ్యిలు, (అన్ని రకములు) మొట్ట మొదట మార్కెట్ 50% ఖరీదు చెల్లించి, మిగిలిన డబ్బు 3 యేండ్లలో చెల్లించవచ్చును.
వివరములకు :
హిందూస్థాన్ మెషిన్ క్రాఫ్ట్
నెం. 159/160 మూర్ వీధి, మద్రాసు—1

కావలెను
తణుకు, S. B. S. హోరియంటల్ గరల్స్ స్కూలులో పనిచేయుటకు అర్హత కల్గిన ఈ దిగువ మదహరించబడిన పోస్టులకు (స్త్రీ) టీచర్లు కావలయును. దరఖాస్తులు 30—5—67 లోగా కరస్పాండెంటుకు పంపుచూ, ఒక కాపీని Inspector of Oriental Schools, Vijayavada-3 కు పంపవలెను. గవర్నమెంటు స్కేలు ఇవ్వబడును. 1. Headmistress-B.A B ed; (Telugu or Social 2. Sanskrit Pandit — విద్యాప్రవీణ (లేక) సిరోమణి 3. Telugu pandit — భాషాప్రవీణ 4. P. E. T - Higher T.T.C
కరస్పాండెంటు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీ శాఖ
ఏలూరు అటవీ విభాగము
అనుబంధంలో పేర్కొన బడిన యూకలిప్టస్‌లోట ప్రాంతాలనుండి మొద్దులను వెళ్ళగించడం, సేకరించడం,నరకడానికి సంబంధించిన అధికారాలను దత్తంచేసే వేలంపాట 17—5—1967వ తేదీ మధ్యాహ్నం 3గం. జరుగుతుంది.
2. దీనికి సంబంధించిన ఇతర వివరాలను జిల్లా అటవీ శాఖాధికారివద్దనుండి ఆఫీసు పని వేళల్లో పొందవచ్చు.
3. పాటకు ముందుగా ప్రతి వేలంపాట దారుడూ 200 రూ.లను బయానాగా చెల్లించవలసి వుంటుంది.
4. అమ్మకం మొత్తాన్ని మూడు సమ వాయిదాలలో పూర్తిగా చెల్లించాలి. మొదటిది పైన పేర్కొన్న అధికారానికి సంబంధించిన కన్సర్వేషన్ ఆర్డర్లు అందిన 7 రోజుల లోగా, రెండవది, 1—7—1967 తేదీన, మూడవది 31—12—1967 తేదీన చెల్లించాలి.
5. కన్సర్వేషన్ ఆర్డర్లు అందిన 10 రోజులలోగా హెక్టారుకు 10/—రు. చొ: బేరీజువానాన్ని చెల్లించాలి. అవసరమైన అగ్రిమెంటు వ్రాయాలి.
అనుబంధం

| నకుని నెం. | కాలయూనిట్ పేరు | స్థలవిస్తీర్ణం హెక్టార్లు |
|---|---|---|
| 1. | ఉంగుటూరు ఆర్.ఎస్.యూక బిట్స్ తోట ప్రాంతం. | 44—50 |
| 2. | నల్లచెర్ల ఆర్. ఎస్. యూక బిట్స్ తోట ప్రాంతం. | 88—00 |

(సం.) డి. పి చౌదరి
జిల్లా అటవీ శాఖాధికారి, ఏలూరు.

ది రాయలసీమ మిల్స్‌లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు :
రాయనగర్, ఆదోని (పోస్టు)
(కర్నూలు జిల్లా)
నోటీసు
ది రాయలసీమ మిల్స్ లిమిటెడ్, ఇరవై ఒకటవ సంవత్సర సర్వసభ్య సమావేశము రాయనగర్, లలోని పి.వో., కర్నూలుజిల్లా యందలి కంపెనీ రిజిస్టర్డు ఆఫీసునందు 28 జూన్ 1967 తేదీ బుధవారము మ: 2—30 గంటలకు జరుపబడునదియు, సదరు సమావేశములో చర్చింపబోవు అంశములను గూర్చిన వివరములు, ఈ సమావేశవిషయమై సభ్యులందరిలో ఒక్కొక్కరికి ప్రత్యేకముగా పంపబడు నోటీసుందు వివరీకరింపబడి యున్నదనియు, యీ ప్రకటన నోటీసు ద్వారా తెలియజేయుచున్నది.
షేరుట్రాన్స్‌ఫరు పుస్తకములు, కంపెనీ సభ్యుల రిజిస్టరు పుస్తకములు 14 జూన్ 1967 నుండి 5 జూలై 1967 వరకు (రెండు రోజులు కలిపి) మూసియుంచబడును.
(బోర్డువారి ఉత్తరువులో)
ఫర్ ది రాయలసీమ మిల్స్ లిమిటెడ్,
ఫర్ ప్రా: రాయలసీమ ఏజన్సీస్,
రాయనగర్, ఆదోని, 26—4—67. } ఎం పోమన్న, మేనేజింగ్ పార్టనర్, మేనేజింగ్ ఏజెంట్స్
గమనిక : ఈ సమావేశమునకు హాజరై వోటు చేయు హక్కుగల సభ్యుడైనచో, ప్రాక్సీని తనకు బదులుగా నియమించు వచ్చును. ఆ ప్రాక్సీ కంపెనీ సభ్యుడుగా నుండనక్కరలేదు.

లక్షాధికారి జీవితమున్నదా ?
తెలుసుకొనేవారు పోస్టుకార్డుపై ఒకవంద పేరు, మదరాసు వయస్సు, పూర్తి పేరు అడ్రసులో వ్రాసివంపండి. కేరళ జ్యోతిష శాస్త్ర ప్రకారము వ్యాపారం,ఉద్యోగం, వ్యవహారములు, వివాహం, సంతానం, స్త్రీ సుఖములు, లాటరి, అద్భుత గుడియులు, దూర యాత్రలు వగైరా వివరములు 12 నెలలకు కష్టసుఖముగ్రహాసి రు. 2—75కు వి.పి.చేయబడును. వంశపారంపర్యముగా బ్రభ్యాతిచెందిన
ఎం. పరీక్ష జ్యోతిషి. 2వ లైను, పాత్రుత్రివారితోట, గుంటూరు.

విజయవాడ మునిసిపాలిటీ
టెండరు నోటీసు
1967—63 సంవత్సరమునకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు మరియు హెల్త్ అసిస్టెంట్లకు యూనిఫాములు సరఫరా చేయుటకు నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు స్పెషల్ ఆఫీసర్‌గారికి 23—5—67 తేదీ సాయంత్రం 3 గంటల వరకు కోరబడుచున్నవి. ఆ టెండర్లు వారిచే అదే రోజు సాయంత్రం 4 గంటలకు లేదా ఇబడును. మునిసిపల్ ఇంజనీరు 3 లు చెల్లించి, టెండరు ఫారములు 22—5—57 తేదీ సాయంత్రం 3 గం. వరకు పొందవచ్చును.
ఏ కారణము తెలుపకయే ఏ టెండరునైనను లేక మొత్తము టెండర్లను నిరాకరించుటకుగాని లేక అనుమతించుటకుగాని సెక్రెటరీగారు హక్కును పొందియున్నారు.

| | |
|---|---|
| అంచనా మొత్తం | రూ 6000 |
| టెండరు ధరావత్తు | రూ 150 |
| తదుపరి ధరావత్తు | రూ 150 |

(సం.) కె మాధవరావు
మునిసిపల్ ఆఫీస్, విజయవాడ. } స్పెషల్ ఆఫీసర్, 2—5—67.

WANTED
అగ్రికల్చర్ డిపార్టుమెంటులో అగ్రికల్చర్ ఇన్‌స్పెక్టర్లుగను, II గ్రేడు ఫీల్డుమన్ గను,క్రాప్ ఇన్‌స్పెక్టర్లుగను పనిచేసి నెల 1కి 130 రూ. నుండి 180 రూ. వరకు జీతమునుసంపాదించుటకు శిక్షణ పొందేనిమిత్తం (ఆంధ్రప్రదేశ్, మదరాసు గవర్నమెంటులు జరుపు పరీక్షలకు) vth రం, S.S.L.C., H.S.C. మరియు మెట్రిక్యులేషన్ పాస్‌లేకపోయిన అవసరులనుండేదరఖాస్తులు రాలు కోరబడుచున్నవి. ఉద్యోగముయ్యారంటే. గవర్నమెంటు స్కాలర్‌షిప్ మరియు హాస్టలు అనుకూలములు కలవు. ప్రాస్పెక్టస్సు మరియు అప్లికేషన్‌లకు రు 2/— M.O. చేయవలెను.
K. Narabhushanam; B. E., Principal, S. C. Engineering College, Bellary, Phone No 507. Registered by the Government.

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు : స్టీల్ క్రిట్‌హౌస్, 4వ ఫ్లోర్, దిన్‌షావాచా రోడ్, బాంబాయి—1.
మద్రాసు / పోర్టు బ్లయర్
m. v 'అండమాన్స్'
పై నౌక మద్రాసునుండి పోర్టుబ్లయర్‌కు 12—5—1967వ తేదీన బయలుదేరును. నౌకలో ఎక్కు పిర్యాదులు ఉ: 8 గంటలకు సెంటర్ పర్ట్‌లో ప్రారంభమగును.అలుపైన ఉ: 10 గంటకు నౌక రేవు వదలును.
నౌక రేవు వదలుటకు 24 గంటలు ముందుగా ప్రయాణీకులు లాంచిక్కట్లు తీసుకొనబడును. 10—5—1967 తేదీనుండి పూర్తిగా ధరఖాస్తులేరవేయుని సరకులు ఈ నౌకలో పంపబడకపోవచ్చును.ఇతరవివరములకు ఏజెంట్లను సంప్రదించండి. ఏజెంట్లు :
కె. పి. వి. షేక్ మహమ్మద్‌రపుత్తర్ & కో.
41, లింగిచెట్టి వీధి, మద్రాసు—1
ఫోన్ : 22761 తంతి 'SHIPINDIA'

KASTURBA MEDICAL COLLEGE
Manipal Post. South Kanara District ysore State.
(Affiliated to Mysore University
Applications are invited for admission to the Pre - Professional course in Medicine leading to M.B. B.S degree, Bachelor of Dental Surgery and Bachelor of Pharmacy in the above College. Admission is open to students from all States Only those who have passed or expect to pass Pre University. First year Science or Higher Secondary Examination with Physics. Chemistry and Biology with not less than 50% marks in Science subjects are eligible to come for the interview. Last date for reserving seats for the medical course is 26 th May, 1967 for being considered for admission for the session commencing from 24 th June. 1967. Interview is on 1 st June, 1967. Remit Rs. 5/- by a Postal Order for application form & prospectus to the Registrar, Academy of General Education, Manipal Post, South Kanara District, Mysore State.

## వైద్యసిబ్బంది రిటెంచిమెంటు

### పలదని పదవ ఆంధ్ర వైద్య మహాసభ విజ్ఞప్తి

మచిలిపట్నం, మే 8 : వైద్య ఆరోగ్య సర్వీసులలో పని చేసే వైద్యులను రిటెంచి చేయరాదని, హాఫ్ డ్యూటీకు 250 రూపాయల చొప్పున, పార్టు గ్రాడ్యుయేట్లకు 300 రూపాయలు చొప్పున వేతనాలు యివ్వాలని, సాంకేతిక సంస్థలలో పనిచేసే వారికి కేంద్ర వేతనాలు, ప్రైవేటు ప్రాక్టీసు చేయునందుకు యిచ్చే వేతనం యివ్వాలని కోరుతూ, నేడిక్కడ ముగిసిన పదవ ఆంధ్రప్రదేశ్ వైద్య మహాసభలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ తీర్మానాలు చేయటం జరిగింది.
నేటి ఉదయం నిజాం కాస్త్రంపై జరిగిన గోష్ఠిని, పాండిచ్చేరిలోని జవహర్ లాల్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ డి. జి. రెడ్డి నిర్వహించారు. వైద్యానికి, శాస్త్ర చికిత్సకు సంబంధించిన అత్యవసర కార్యకలాపాలలో ప్రత్యేక అంశాలను గురించి ఎనిమిది మంది ప్రముఖ వైద్యులు చర్చించారు.
మహాసభ అధ్యక్షులు శ్రీమతి శాంతాబాయి సాత్వలేకర్ ఐ. ఎం. ఏ. మాజీ కుట్టులు శ్రీ శాంతిలాల్ సిషా, పరిశీలకులుగ హాజరైనారు.
గోష్ఠిలో పాల్గొన్న వారికి డాక్టర్ షా అభినందనలు తెలుపుతూ, వైద్యులందరూ ఐ. ఎం. ఎ. లో సభ్యులు కావాలన్నారు. చర్చలు ఉన్నత స్థాయిలో కలవని ఆయన ప్రశంసించారు.
డాక్టర్ శాంతాబాయి తుదిపలుకు చెబుతూ మహాసభను ఉన్నత స్థాయిలో నిర్వహించబడ దానికి దోహదం చేసిన అప్పాసి సంఘం సేవలను ప్రశంసించారు. ఐ. ఎం. ఎ.లో సభ్యుల్ని చేర్చించడంలోను సంస్థ కార్యకలాపాలను నిర్వహించడంలోను బాధ్యత వహించేందుకు యువకులు ముందుకు రావాలనిఅవె విజ్ఞప్తి చేశారు.
వ్యవస్థా కార్యదర్శి డాక్టర్ టి. ఎ. సుబ్రహ్మణ్యేశ్వరరావు వందన సమర్పణ చేశారు.
క్రితం సాయంకాలం జరిగిన సమావేశానికి డాక్టర్ సి. నరసింహారావు (గుంటూరు) అధ్యక్షత వహించారు. ముఖ్యమైన విషయాలపై తొమ్మిదిమంది డాక్టర్లు పత్రాలు చదివారు. ఆఖరున డాక్టర్ బంకలేచంద్ర మధుమేహ వ్యాధిని గురించి ప్రసంగించారు. శిశుజననం డాక్యుమెంటరీ ప్రదర్శించారు.
సాంఘిక సేవకు ఐ. ఎం. ఎ. చిత్తూరు బ్రాంచిని ఈ ఏడాది అత్యుత్తమ శాఖగా నిర్ణయించి నరసింహారావు స్మారక రోలింగ్ షీల్డును ఆ శాఖకు మహాసభ బహూకరించింది.
మహాసభ నేటితో సమాప్తమైంది. (స్వ. వి)

—:o:—

## విద్యానికేతన్‌లో స్వర్ణోత్సవ శతజయంతి ఉత్సవం

విజయవాడ మే 8 : దేశోద్ధారకుని దేశభక్తి, కళా సేవలు దేశంలో నిష్ఠ స్థానం అలంకరించుగలవు అని యిక్కడ శ్రీ విద్యానికేతన్‌లో జరిగిన దేశోద్ధారక శత జయంతి ఉత్సవ సభలో ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహం వక్కాణించారు.
సాహిత్య పత్రికలు, కళాసంబంధాలు, గీతా వ్యాఖ్యానాలు మొదలగునవి సత్కార్యాలుచేసిన ఆంధ్రభోజుని శ్రీ పంతులుగారు కళా ప్రపూర్ణులైనారని, దేశోద్ధరణకు తన తను, మన, ధన, విద్యలను సంతోషముతో సద్వినియోగం చే. శారదపతి దేశోద్ధారకు డైనారని శ్రీ నరసింహం స్పష్టం చేశారు.
అనంతరం శ్రీ పి. ఎస. శర్మ ప్రసంగిస్తూ మహనీయులు తాము చేసిన సత్కార్యముల ద్వారా మృతజీవులేనని అన్నారు.

తంటు - వింటు - కొంటే
తంటు గాలే తనాది
వింటు బాలతనీ వినాలి
కొంటే
శ్రీగిరిజా గైడ్
కొనాలి!
"శ్రీ గిరిజా గైడ్స్"
3, 4, 5 తరగతులకు
ప్రతి గైడునందు
అన్ని సబ్జక్టులు ఉంటాయి!

చర్మవ్యాధులచే
బాధపడువారికి ముఖ్యవివరము
మా ప్రధాన వైద్యులు
డా॥ శంకరనారాయణ B.A.B.L.

ప్రసిద్ధ సిద్ధ వైద్యులు చర్మవ్యాధుల నిపుణులు, ఈక్రింది కేంద్రములకు వస్తున్నారు. తామరు తెల్లమచ్చలు, దద్దుర్లు నవాలుపట్టైనవ్యాధులు గలవారు వారిని సంప్రదించి, శాశ్వతముగా పుచ్చుకొనండి.
నెల్లూరు : 12 మే — శ్రీ కోటల లాడ్జి, (ఎ.సి.పిడి) చీరాల: 13 & 14 మే—జడిపిలాడ్జి గుంటూరు : 15 మే—జడిపి శ్రీనివాస్, వైట్రోస్టెల్ రోడ్. విజయవాడ: 16 & 17 మే—మోదరిగ్ రోడ్, సాయిరాంగరం రోడ్. ఏలూరు: 18 మే. పటేలమహల్ లాడ్జి, శ్రీ శ్రీనివాసరావు సంప్రతింపు వేళలు: ఉ. 8—12 & సా. 2—5
ANANDA VAIDYA SALAI PALNIDS: I.

## హంస్సేన్ ఎన్నిక భారత్ మత రహిత విధానానికి ఘనవిజయం

### కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, మే 9 : భారతదేశం అనుసరిస్తున్న సెక్యులరిజానికి డా. జాకీర్‌హుస్సేన్ గెలుపు ఘన విజయమని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ నాడార్ అన్నారు.
సెక్యులరిజం కాంగ్రెసు మూల విధానంలో ఒకటి. డా. హుస్సేన్‌ను ఎన్నుకొనడంలో కాంగ్రెసు, కాంగ్రెసు ద్వారా ప్రజలు తమకు యీ సిద్ధాంతంపై గల ప్రగాఢ విశ్వాసాన్ని మరొక్కసారి బుజువు చేసుకొన్నారు అని ఆయన అన్నారు.

### శ్రీ మొరార్జీ వ్యాఖ్య

రాష్ట్రపతి పదవికి డాక్టర్ హుస్సేన్ ఎన్నికయినందుకు ఆయనను ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ అభినందిస్తూ, ఈ ఎన్నిక భారత కాంగ్రెస్ ఆదర్శాలకు బుజువు అని అన్నారు.
డాక్టర్ రోహియా వ్యాఖ్యానిస్తూ ఎలాంటి రోజులలో ఎదురయే సంక్షోభాన్ని ఎదుర్కొనవలసి వుంటుందో ఆ సంక్షోభం ఏమిటో ఆయన తెలుసుకోలేదు. కాని ఈ ప్రభుత్వానికి ఒక సమస్య తలుపులు మరొక సమస్య ఉత్పన్నమవుతుందని మాత్రం పేర్కొన్నారు.
ప్రజాసోషలిస్టు పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ సురేంద్రమోహన్ వ్యాఖ్యానిస్తూ వోట్ల ప్రజాస్వామ్యయుతమైన తీర్పును అంతా సంతోషంతో ఆమోదించవలసి వుందన్నారు. డాక్టర్ హుస్సేన్ ప్రస్తుత సమస్యల పరిస్థితి నుంచి దేశాన్ని సరైన సరిహద్దులకు తీసుకొని వెళ్ళగల సమర్థత ఆయనకు వున్నదని ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు.
పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ఉప నాయకుడు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా ఒక ప్రకటన చేస్తూ,డాక్టర్ హుస్సేన్ ఎన్నిక అందరికీ విజయంగా అభివర్ణించారు.
శ్రీ జే. బి. కృపలానీ ఒక ప్రకటనచేస్తూ డాక్టర్ హుస్సేన్‌ను అభినందించారు.
బంగ్లాకాంగ్రెస్ నాయకుడు హుమాయున్ కబీర్ ఒక ప్రకటన చేస్తూ తాను హుస్సేన్ ఎన్నిక కాగలదనే భావించానని, అయితే వోట్ల తేడా పెద్దగా లేదని అన్నారు. అర్హుడైన వ్యక్తిని జాతి సక్రమంగా గౌరవించినదన్నారు.
స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ దయా భాయ్ పటేల్ తాను ఆశాభంగం చెందానన్నారు.
అఖిల భారత సిఖ్ సమితి అధ్యక్షుడు శ్రీ యు. ఎస్. దుగ్గాన్ డాక్టర్ హుస్సేన్‌ను హృదయపూర్వకంగా అభినందిస్తూ ఒక టెలిగ్రాం పంపారు.
కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి డాక్టర్ తారా సుబ్బారాయుడు ఒక ప్రకటన చేస్తూ డాక్టర్ హుస్సేన్ విజయానికి కృషి చేసిన పార్టీలు, రాష్ట్రాలలోని తన పార్టీ సహచరులను అభినందించారు.
రాష్ట్రపతి ఎన్నిక ఫలితం అనుకోనివారు అందరికీ పరాభవమని తాను విశ్వసిస్తున్నానన్నారు. ప్రతిపక్షాలు ప్రతిపక్షగా పనిచేస్తున్నాయని రాజకీయ అనుకోనివారిని విశ్వసించే శక్తులపై ప్రగతిపథంలోని భారత ప్రజల వాస్తవమైన విజయంగా భావిస్తున్నానని పార్లమెంటు కాంగ్రెస్ నేత ప్రధాన కార్యదర్శి అయిన డాక్టర్ సింగ్ పేర్కొన్నారు.

### గిరి సందేశం

డాక్టర్ జాకీర్‌హుస్సేన్‌ను రాష్ట్రపతిగా ఎన్నుకొన్నందుకు దేశం గర్వపడాలని ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన శ్రీ వి. వి. గిరి ఒక సందేశంలో పేర్కొన్నారు. ఈ ఎన్నికవలన భారతదేశం నిజంగా సెక్యులర్ రాజ్యమని రుజువైనట్లు కూడా అయిన పేర్కొన్నారు.
"మీరోగల అత్యున్నత గుణగణాలు, మీ త్యాగనిరతి కారణంగానే ఈ అత్యున్నత పదవి మిమ్మల్ని వరించింది" అని శ్రీ గిరి తన సందేశంలో పేర్కొన్నారు.

### అజయ్‌ముఖర్జీ అభినందనలు

"రాష్ట్రపతిగా ఎన్నికైన మీకు నా శుభాకాంక్షలు అందజేస్తున్నాను. మీరు ఆయురారోగ్యాలతో ఉండాలని నా ఆకాంక్ష" అని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ డా. జాకీర్ హుస్సేన్‌కు తమ శుభాకాంక్షలు తెలిపారు.
డా. జాకీర్ హుస్సేన్ రాష్ట్రపతిగా ఎన్నికైనందుకు నాబట్టి రాష్ట్రప్రజలు లౌకికవాదాన్ని కాపాడుకోవడానికి కృషి చేయగలరని తాను ఆశిస్తున్నట్లు పార్లమెంటులోని జనసంఘం ప్రధాన నాయకుడు శ్రీ కన్వర్‌లాల్ గుప్త ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
దేశంలో ప్రగతివాదులు బలపడినట్లు డా. హుస్సేన్ విజయంలో స్పష్టమవుతున్నట్లు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
డా. హుస్సేన్ విజయం వలన భవిష్యత్‌లో రాజకీయ జీవితం ఎలా ఉండబోయేదీ స్పష్టమైనదని కూడా ఆయన అన్నారు.
ఈ ఎన్నిక ద్వారా కాంగ్రెసు పార్టీ సమైక్యతలో ఉన్నదని స్పష్టమే గాక ప్రతిపక్షాలలోని ప్రగతి శక్తులను ఆకర్షించినదనటంలో కూడా సందేహం లేదు అని కూడా ఆయన అన్నారు.

—:o:—

## డాక్టర్ హుస్సేన్ విజయం రాజధానిలో హర్షామోదాలు

హైదరాబాద్, మే 9: రాష్ట్రపతి పదవికి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ ఎన్నికకు రాజధానిలో హర్షామోదాలు వ్యక్తమైనాయి. ఓటయిన నుంచి వార్తాపత్రికలకు, వార్తా సంస్థలకు సర్వియాడుంగా టెలిఫోన్‌కాల్స్ వస్తూనే వున్నాయి. సోమ్ల శెట్కీలు జరుగుచుండగా డాక్టర్ హుస్సేన్‌కు కనబడుచూచున్నవి ఆధిక్యత హర్షధ్వనులుగానే వున్నప్పటికీ, అధికార ప్రకటన వెలువడినంతవరకూ ఆత్రుత ప్రదర్శిల్లింది.
డాక్టర్ హుస్సేన్ విజయంలో, మతాతీత వ్యవస్థపట్ల ప్రజలకున్న విశ్వాసాన్ని పునరుద్ఘాటించినట్లయిందని రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.
నాలుగవ పార్టీత్రిక ఎన్నికలలో కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ పరాజయం పొందింది. ఆ తర్వాత జరిగిన ఈ రాష్ట్రపతి ఎన్నిక చాలా తీవ్రమైన పోటీగా పరిణమించింది. ఇందులో కాంగ్రెస్ విజయం సాధించటం చూస్తే కాంగ్రెస్‌కు అధ్యక్షుడే తిరిగివచ్చే అనిపిస్తున్నది.
హైదరాబాద్‌లోని మధ్యతరగతి కుటుంబ కుటుంబంలో డాక్టర్‌హుస్సేన్ జన్మించడం నగరవాసులకు మరింత గర్వకారణంగా వుంది. డాక్టర్ హుస్సేన్ ఎనభైఏడు సంవత్సరాల వయస్సులో వున్నప్పుడు ఆ కుటుంబం ఉత్తరప్రదేశ్ తరలివెళ్ళింది.

### రాఘవులు హర్షం

హైదరాబాద్, మే 9: డా. హుస్సేన్ విజయం భారత దేశం అనుసరించే సెక్యులర్ విధానానికి ఘనవిజయమని రాష్ట్ర విద్యా శాఖామంత్రి శ్రీ టి. వి.రాఘవులు దేశ హర్షం వెలిబుచ్చారు.

### నగర కాంగ్రెసు ఉపాధ్యక్షుడి హర్షం

కాంగ్రెసు పార్టీకి, సెక్యులర్ విధానానికి డా. హుస్సేన్ విజయమని నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎల్రం సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. వెంకటస్వామి ఒక ప్రకటన చేస్తూ డా. హుస్సేన్ విజయం తథ్యమని మొదటినుండి భావించి నప్పటికీ, ప్రచారకాలం తీవ్ర ప్రచారం కారణంగా కొంత ఆందోళన ఉత్పన్నమైనదని అన్నారు.

## చేనేత వస్త్రాలపై రిబేటు రద్దు

హైదరాబాద్, మే 9: చేనేత వస్త్రాలు పెద్దఎత్తున్నకొత్తరూపాలతోనూ, అమ్మకాలపై రాయితీలు మరియు ప్రభుత్వ సంస్థలు నేసేవారుపనులు ప్రభుత్వ కుటీర పరిశ్రమలు దుకాణాలు అమ్మకాలపై రిబేటు పథకం జూన్ 1 నుంచి ఆపులలో వుపసంహరించ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది.

## జకీర్ హుస్సేన్‌కు బ్రిటిష్ రాణి అభినందనలు

న్యూఢిల్లీ, మే 9: రాష్ట్రపతిగా ఎన్నికైన డాక్టర్ జాకీర్‌హుస్సేన్‌ను అభినందిస్తూ బ్రిటిష్‌రాణి ఎలిజబెత్ ఒక సందేశం పంపారు.
"భారత రాష్ట్రపతిగా ఎన్నికైన మీకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఉప రాష్ట్రపతిగాను, విద్యారంగంలోను మీరు భారత జాతికి చేసిన సేవలు విశేషంగా గుర్తింపబడినవి.రాష్ట్రపతిగా మీరుండేకాలంలో భారత ప్రజల గరిష్ఠమైన ప్రగతి సాధింపబడుతుందని ఆశిస్తున్నాను" అని ఎలిజబెత్ రాణి పంపిన సందేశంలో పేర్కొన్నారు. బ్రిటిష్ హైకమిషనర్ జాన్ గిల్మోర్ నేటి సాయంత్రం ఈ సందేశాన్ని డాక్టర్ జాకీర్ హుస్సేన్‌కు అందచేశారు.

### పశ్చిమ జర్మనీ అధ్యక్షుని అభినందనలు

బాన్, మే 9 : భారత రాష్ట్రపతిగా ఎన్నికైన డాక్టర్ జాకీర్‌హుస్సేన్‌ను అభినందిస్తూ పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు లుబ్కే ఒక సందేశం పంపారు. డాక్టర్ జాకీర్ హుస్సేన్ రాష్ట్రపతిగా, భారత ప్రగతిని సాధించగలరని విశ్వసిస్తున్నానని, రాబోవు సంవత్సరాలలో, భారత—జర్మన్ మైత్రి కూడా పెంపొందగలదని విశ్వసిస్తున్నానని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు.

### న్యూయార్క్ పర్గాల సంతృప్తి

న్యూయార్క్, మే 9. భారత రాష్ట్రపతిగా డాక్టర్ హుస్సేన్ ఎన్నికైనట్లు వచ్చిన వార్త ఇక్కడ సంతృప్తిని కలిగించింది. డాక్టర్ హుస్సేన్ కనుక వోడి పోయినట్లయితే ఇండియా ప్రభుత్వ భవిష్యత్తు ఏమిటన్న విషయంపై గత కొద్ది రోజులుగా ఇక్కడ ఆందోళన వ్యక్తం కాగా ఇప్పుడు డాక్టర్ హుస్సేన్ ఎన్నిక సంతృప్తిని కలిగించింది.
పోటీ మొత్తం ప్రతిపదిక కిందకు మారిన వోట్లు పంచి వెళ్ళాలంటే ముస్లిం అయిన డాక్టర్ జాకీర్‌హుస్సేన్‌ను రాష్ట్రపతిగా ఎన్నుకోవడం ఆ విధంగా సెక్యులర్ దేశంగా భారత్ తన పేరును నిలబెట్టుకొనడం దవ్వుల్లోనున్నదని ఆకట్టుకున్నది.

## లాంస్‌నాయుడే ఇద్దరి హత్య

### సామర్లకోట వద్ద స్థలం విషయమై వివాద ఫలితం

కాకినాడ, మే 9: సైన్యంలో లాంస్ నాయుక్‌గా పని చేస్తూ సెలవు మీద కాకినాడ వచ్చిన లంకె అప్పారావు, సామర్లకోట రోడ్డు నిర్మాణం గురించిఅక్కడకావురముంటున్న రజకులలో వివాదపడిన ఫలితంగా ఒక స్త్రీతో సహా ఆర్గురిని పొడిచాడు. వారిలో యిద్దరు అక్కడికక్కడే మరణించారు.
గాయపడిన మిగిలిన నలుగురిని ప్రభుత్వ వైద్యశాలలో చేర్చారు. ఆ ప్రాంతంలోని వాతావరణం భీభత్సంగా తయారైంది.
నేరస్థుని పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ ఇ. రామచంద్రరావు పర్యవేక్షణలో దర్యాప్తు జరుగుతోంది. (స్వ. వి.)

## బీహార్‌కు 10 వేల క్వింటాళ్ల ఆంధ్ర బియ్యంతో ప్రత్యేకరైలు

### 20వ తేదీన పంపేందుకు ఏర్పాట్లు: పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ కాకాని ప్రకటన

విజయవాడ, మే 9: రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనుండి ఆహార ధాన్యాలు సేకరించి 20వ తేదీన ఒక ప్రత్యేక గూడ్సు రైలులో బీహారు పంపటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం యీరోజు యిక్కడ ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పారు.
కనీసం 10 వేల క్వింటాళ్లకు తక్కువ గాని బియ్యం, మరో కనీసం 2000 టన్నుల జొన్న మొక్క జొన్న పంపగలమని కూడా ఆయన చెప్పారు.
ఉభయ గోదావరి గుంటూరు, చిత్తూరు పరంగల్, కరీంనగరం మొదలగు జిల్లాలలో ఆహార ధాన్యాల సేకరణ అప్పుడే సాగుతోందని కాంగ్రెసు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు యీ కార్యక్రమంలో చురుగ్గా పనిచేస్తున్నట్లు చెయుకూడా కృషి చేస్తున్నారని ఆయన వివరించారు.
నిల్వలున్న మిగిలిన నలుగురిని ప్రభుత్వ వైద్యశాలలో చేర్చారు. ఆ ప్రాంతంలోని వాతావరణం భీభత్సంగా తయారైంది.
నేరస్థుని పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ ఇ. రామచంద్రరావు పర్యవేక్షణలో దర్యాప్తు జరుగుతోంది. (స్వ. వి.)

## జవానులకు భూమి శిస్తు వాయిదా

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, మే 8 : సరిహద్దు ప్రాంతాల్లో నియమితులైన సైనిక సిబ్బందికి చెందిన భూములపై భూమిశిస్తు, తక్కావి బుణాల సేకరణ వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.
ఈ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ బోర్డుకు ఒక ఉత్తర్వు జారీ చేసింది. సైనిక సిబ్బంది ప్రయోజనాలను పరిరక్షించే లక్ష్యంతో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం చేసిన సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం యీ ఉత్తర్వు జారీచేసింది.
ఈ భూమిశిస్తు, తక్కావి బుణాల సేకరణ వాయిదా ఆంధ్ర ప్రదేశ్‌లో (1) అత్యవసర పరిస్థితిలోనున్నట్లు, యుద్ధ రంగంలోను నియమ

# ప్రభుత్వ చర్యలకు కార్మిక విధానాలకు సమన్వయం

## నిరంతరం వుండాలని హథీ ప్రకటన : గేరా వుద్యమాలు తగవని హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 9 :

కార్మిక విధానాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు సదా సమన్వయమైవుండాలని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జైశుక్‌లాల్ హథీ నేడు కార్మిక మంత్రుల సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

దేశానికంతటికి ఒకేవిధంగా వుండే కార్మిక విధానాన్ని తయారుచేయటానికి వివిధ రాష్ట్రాలలో వివిధ పార్టీల ప్రభుత్వాలు అధికారంలోకి రావటంవలన ఇబ్బంది కలుగకుండా కార్మిక మంత్రుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ హథీ అన్నారు. గత ఎన్నికల అనంతరం కార్మిక మంత్రుల సమావేశం జరగటం యిదే ప్రథమం.

"మనం వివిధ రాజకీయ పార్టీలకు చెంది వుండవచ్చు. అయితే అందరం రాష్ట్రాలకు బద్ధులమై వుంటాము. ప్రజాస్వామ్య సోషలిస్టు సమాజ స్థాపనే మన అందరి లక్ష్యం" అని ఆయన అన్నారు.

"పశ్చిమబెంగాల్‌లోనైనా, మద్రాసు, మహారాష్ట్ర, కేరళలోనైనా ఎదుర్కొనవలసిన సమస్యలు ప్రధానంగా యీ దృష్టిలోనే పరిశీలించాలి" అనికూడా శ్రీహథీ పేర్కొన్నారు.

గేరా ఉద్యమాలు తగవనీ, కేంద్ర, రాష్ట్రాల కార్మిక విధానాల మధ్య సమన్వయం లేకపోవటం [illegible] అనీ ఆయన హెచ్చరించారు.

[illegible] గేరా ఉద్యమాల తోడ్పడటం ఉత్పత్తి దెబ్బతింటుందనీ, ఉత్పత్తిలో ప్రతిష్టంభన ఏర్పడుతుందనీ, అధికారులు, యజమానులకు నైతికంగా పెద్ద దెబ్బతగులుతుందనీ ఆయన పేర్కొన్నారు.

తమ ప్రసంగంలో పశ్చిమబెంగాల్‌నుగురించి శ్రీ హథీ స్పష్టంగా పేర్కొనకపోయినప్పటికీ, పశ్చిమబెంగాల్‌లోని గేరా ఉద్యమాలగూర్చే ఆయన పై మాటలు చెప్పినట్లు తెలుస్తున్నది.

పశ్చిమబెంగాల్‌లోని గేరా ఉద్యమాలపై యిటీ ల దేశంలో చాలా విమర్శలు వచ్చాయి.

## హంస్పేన్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

అని రాష్ట్రపతి పదవికి ఎన్నిక అయిన డాక్టర్ హంస్పేన్‌ను ప్రశ్నించారు.

"దీనికి జవాబు సమస్త విశ్వకొన్న వారికి ఇంకా బాగా తెలుస్తుంది. ప్రజలకు నేనొక్కనిగా ఉండే ఉన్నత స్థానానికి ఎన్నిక అయిన వ్యక్తిని. ఆ ప్రజల ఆకాంక్షలకు ప్రతినిధిగా ఉండాలని మాత్రం నేనుకోంటున్నా. వ్యక్తిగత, సాంఘిక ప్రవర్తనలలో నీతిని, నిజాయితీని, ప్రజా వ్యవహారాలలో నాణ్యతను రుక్షతాన్ని, జాతి శ్రేయస్సుకు విద్యా ప్రధాన సాధనం అనే విశ్వాసాన్ని ప్రజలు నా నుంచి సహజంగా కోరవచ్చు అని డాక్టర్ హంస్పేన్ ఉద్ఘాటించారు.

జాతీయ ప్రణాళికలు కొత్త రాష్ట్రం పరిగా మీరు ఉండాలని చేసిన నిర్ణయం పట్ల మీ మనోభావం ఏమిటి ? అని డాక్టర్ జాకీర్‌హుస్సేన్‌ను అడిగారు.

"నా మొదటి భావం విస్మయత. అయితే క్రియా శక్తిని కలిపి జోడించి విస్మయకాదు. నేర్చుకొని, అభివృద్ధి చెంది, సేవ చేయాలని కోరే వారికి ఉండే లక్ష్యాలను నేను అనుకొన్నట్లు మంచి విస్మయత అని ఆయన వివరించారు. ధైర్యం కలిగించేది, దేనికి నియమింపబడితే ఆ పనికి సాయి తప్పకుండా కృషి చేయటానికి దీక్ష జనింపచేసే అయిన విస్మయత నా మనస్సులో మొదట కలిగింది" అని అన్నారు.

జాతికి ఏమయినా సందేశం యిస్తారా అనగా, ఇంకా జాతీయ, పరిపూర్ణమయిన సాంఘిక జీవిత విధానం మనో ప్రజలకు ఏర్పడటానికి చిత్తశుద్ధితో వారు కృషి చేయాలని కోరుతున్నాను అన్నారు.

"మనం తక్కువ మాట్లాడాలి, వివాదాలు తగ్గించుకోవాలి, గట్టిగా పని చేయాలి, మరిం కట్టుగా ఉండాలి."

## డా॥ జాకిర్‌హుస్సేన్ జీవిత విశేషాలు

70 సంవత్సరాల క్రితం హైదరాబాద్ (దక్కన్)లో జన్మించిన డా. జాకీర్ హుస్సేన్ కుటుంబం ఉత్తరప్రదేశ్‌లోని 'ఇటావా' అనే ప్రాంతానికి తరలిపోయారు. నిజానికి తన్ఖ్ పేర్ల, 'పేఠాంతి' అనుకు డా. హుస్సేన్ రాజకీయాలలో ప్రవేశించిన ఆయన 55 వ ఏటనే ఛాన్సలర్‌గా, లయన రాజ్యసభకు నామినేట్ కాబడినారు. 5 సం.ల తర్వాత ఓఖ్లా గవర్నర్‌గా నియమితులైనారు. 1962 లో దేశానికి ఉపరాష్ట్రపతి అయినారు.

పదవీవిరమణ చేస్తున్న డా. రాధాకృష్ణన్ లాగే డా. జాకీర్ హుస్సేన్ కూడా పునర్నియామక అధ్యాపకులు.

"నేను అధ్యాపకుడను గనుకనే, ఉపరాష్ట్రపతిగా పనిచేస్తున్న సంగతి నే నెప్పుడూ మరిచిపోలేదు" అని యీమధ్యనే ఆయన అన్నారు.

ఈ ఉపరాష్ట్రపతి రాష్ట్రపతి పదవులను అలంకరించడానికిముందు ఆయన 30 సం.ల కాలం వైస్ ఛాన్సలర్‌గాను, 10 సం.లు గవర్నర్‌గాను దేశానికి సేవచేశారు.

5 సం.లపాటు ఆయన రాజ్యసభ చైర్మన్ పదవిని అతిగౌరవప్రదంగా, నిష్పక్షపాతంగా నిర్వహించారు. దేశపిత మహాత్మాగాంధీ ప్రేమాభిమానాలను, జవహర్‌లాల్ నెహ్రూ ఆదర గౌరవాలను అందుకున్న డా. జాకీర్ హుస్సేన్ నిజాంకి 1902 లో ఉపరాష్ట్రపతిపదవికి నెహ్రూగారు ప్రతిపాదించారు.

డా. జాకీర్‌హుస్సేన్ భారతదేశ సంస్కృతిని సమన్వయరూపంలో లక్ష్యం చేసుకుని ప్రచారం చేసిన మహాత్ముడుగా ఆయన పాశ్చాత్య దేశాలు కొనియాడాయి.

ఒకసారి ఇటలీ గురించి వ్యాఖ్యానిస్తూ యీ విద్యావేత్త అన్నారు. "జీవితం మనోహరమైనదయితే ఉరకలేత్తే ఉద్యమం లాంటిది" నిజంగా జీవితాలు అయినదే పర్యాయం.

ఆయన ఉద్యోగంలో పిల్లకాయిన్ జీవిత మనేది మంచిదా అయినదిగనక ప్రగతి, పతనం అనే పత్రికలను ప్రతిదినమూ ఏరుకునేదయింది—సార్థక జీవితం స్వాస్థ్య లక్ష్యంవేగగా, త్యాగం సేవ అనే అర్థాలు కేవి పురోగమిస్తాయి.

అలీఘర్ విశ్వవిద్యాలయ మంచి ఆయన వి.సి. గా పనిచేసుకున్నారు. విద్యా విధానంలో చేసినవారు, విద్యార్థులకు మార్పులు తేవాలనే దృష్టిలో ఆయన రాజీనామా ఇచ్చి దూరం గా వున్నారు.

## ధాన్యాలపై సబ్సిడీ తగ్గింపు

### కేంద్రం తుది నిర్ణయం వాయిదా

న్యూఢిల్లీ, మే 7 — దిగుమతిచేస్తున్న బియ్యానికి, గోధుమలకు ప్రస్తుతం ఇస్తున్న సబ్సిడీలో కొంత మొత్తం తగ్గించడానికి సంబంధించిన తుది నిర్ణయాన్ని కేంద్ర మంత్రివర్గం నేడు వాయిదా వేసింది.

మంత్రి వర్గంలోని ధరలు—ఉత్పత్తి—ఎగుమతుల ఉప సంఘం యీ సమస్యను గతంలో పెక్కుసార్లు చర్చించింది కాని దృఢమైన నిర్ణయానికి రాలేకపోయింది. కేంద్ర వ్యవసాయశాఖవారు ఈ విషయాన్ని ఇప్పుడు కేంద్ర మంత్రివర్గం ముందుకు తెచ్చారు.

అయితే మంత్రివర్గ ఉపసంఘం సూచనలు వచ్చేవరకు వేచి వుండాలని మంత్రివర్గం ఏకాభిప్రాయంగా వ్యక్తమైంది.

ఆహార ధాన్యాలు ఎరువుల మీద ఇస్తున్న సబ్సిడీలో 100 కోట్ల రూపాయలు తగ్గించాలని కేంద్ర ఉపసంఘం యోచిస్తున్నది.

ఇందులో ఆహార ధాన్యాలకు ఇచ్చే 119 కోట్ల రూపాయలనుంచి 40 కోట్లకు ఎరువులకు ఇచ్చే సబ్సిడీ 69 కోట్ల నుంచి 20 కోట్లకు తగ్గించాలన్న సూచనలు వున్నాయి.

(యు. ఎన్. ఐ)

—:o:—

## క్షామపీడితులకు తోడ్పడండి

### రెడ్‌క్రాస్‌తోసహకరించండి: మంత్రి చంద్రశేఖర్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 9—బీహార్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలలోని క్షామపీడిత ప్రాంతాల ప్రజలకు సహాయం చేయడానికి తాము చేయగలిగిన సహాయాన్ని రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా అందజేయవలసిందిగా ప్రజలకు కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ నిన్న విజ్ఞప్తి చేశారు.

13,0 ల సహాయక పంపిణీ కేంద్రాలను వారు ప్రస్తుతం నిర్వహిస్తున్నారు. విదేశాలలో గల సోదర సంస్థలనుంచి మూడు కోట్ల రూపాయల మేరకు సహాయం లభించింది. దానిని వీరు పంపిణీ చేశారు.

రెడ్‌క్రాస్ సంస్థ న్యూఢిల్లీలోని ప్రధాన కార్యాలయానికి ప్రజలు డబ్బు పంపవచ్చు నన్నారు. సమ్మెలు శాఖలకు అందజేయాలన్నారు. గత సంవత్సరం ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు, ఒరిస్సా, రాజస్థాన్‌లో రెడ్‌క్రాస్ సంస్థవారి ఆధ్వర్యంలో పంపిణీ కేంద్రాలు పని చేశాయన్నారు.

రెడ్‌క్రాస్ దినోత్సవ సందర్భంగా ఆకాశవాణి ద్వారా మంత్రి శ్రీ చంద్రశేఖర్ ప్రసంగించారు.

## రాజస్థాన్ అసెంబ్లీ ఉప సభాపతి

### కాంగ్రెసు సభ్యుడు విజయం

జైపూర్, మే 9—రాజస్థాన్ శాసన సభకు కాంగ్రెసు సభ్యుడు శ్రీపూనాచంద్ చిస్తాయ్ నేడు ఉప సభాపతిగా ఎన్నికైనారు.

ఆయనకు 91 వోట్లు రాగా, ఆయనతో పోటీ చేసిన శ్రీ సతీష్ చంద్ర అగర్వాల్ (జనసంఘ)కు 86 వోట్లు వచ్చాయి. రాజస్థాన్ శాసన సభలో మొత్తం 182 మంది సభ్యులు వున్నారు. ఒక స్థానం ఖాళీగావుంది.

—:o:—

## భారత్ విదేశ వాణిజ్యం

### శ్రీ అశోక్ మెహతా సూచన

న్యూఢిల్లీ, మే 8 : వచ్చే పది పన్నెండు సంవత్సరాలలోను భారత్ విదేశీ వాణిజ్య స్వరూపంలో పూర్తి మార్పులు రావాలని ప్రణాళిక మంత్రి శ్రీ అశోక్ మెహతా నేడు నొక్కి వక్కాణించారు.

ప్రస్తుతం దేశంనుంచి ఎగుమతి అవుతున్నదానికి రెట్టింపు మరుకులు దిగుమతి అవుతున్నవని, ఈ పరిస్థితిని దిగుమతి చేసుకుంటున్న వానికి రెట్టింపు ఎగుమతి జరిగే టట్టుగా మార్పు జరగాలని కూడా శ్రీ మెహతా వివరించారు.

భారత విదేశ వాణిజ్య సంస్థలో శ్రీ అశోక్ మెహతా స్నాతకోపన్యాసం చేస్తూ భారత్‌లోని 50 కోట్ల ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రపంచం నిరంతరం సంసిద్ధంగా వుండదని హెచ్చరించారు. దేశఆర్థిక వ్యవస్థ ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి అనువుగా, ప్రస్తుతం వున్నట్టుగా, లేగ సన్నని మనుకుల ఎగుమతికి కూడా ప్రయత్నించడం అవసరమని కూడా ఆయన అన్నారు.

## ముఖ్యమంత్రిప్రకటన

(1 వ పేజీ తరువాయి)

పైపులకు సరఫరా చేస్తే అది గ్రిడ్ ఎలా అవుతుందని, గ్రిడ్ ఎందుకని ముఖ్యమంత్రి అడిగారు. ఈ విషయం తాము మే 15 వుదకమండలంలో జరిగే జస్టిఅరాష్ట్రాల మండలి సభలో ప్రస్తావించగలమన్నారు.

## శ్రీశైలం

శ్రీ శైలం ప్రాజెక్టు కాఫర్‌డాములు మధ్య నీరు లోడిచేసే పనిచేసే ఇంజనీరులు అద్భుత సాహసకృత్యాన్ని సాధిస్తున్నందుకు ప్రశంసిస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. విదేశాల సహాయ స్వీకరించక, మన ఇంజనీరులు వారి సమయానికి కాఫర్ డాములు చేశారని అది విశేషమని ముఖ్యమంత్రి ప్రసంగించారన్నారు. శ్రీ ప్రభుదాయి తమవలన యీ ప్రాజెక్టు త్వరలో పూర్తి కాగలదని ఆశిస్తున్నామన్నారు.

### సిబ్బంది తగ్గింపు

ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించాలనిచేసిన ఆలోచనా చొరవుంటే తీరా తగ్గించ యత్నించేటప్పుడు సిబ్బంది తగ్గిస్తున్నామని ఆలోచన చేయటం సరిగా కాదని ముఖ్య మంత్రి తెలిపారు. ఆగంతుకమైన ఖర్చులు తగ్గిస్తున్నామనీ వ్యయాలను మంత్రులూ, ఉద్యోగులూ తగ్గించాలనీ 100 రూపాయలలోపువారు 15 శాతం, 100 పైబడినవారికి 25 శాతం ప్రత్యేక జీతాలు తగ్గించబడినవని ముఖ్యమంత్రి చెప్పారు.

సిబ్బంది తగ్గింపు పిల్లలనంతరమనుకోవడం లేదు కాకుండా చేస్తున్నామనీ అనవసరమైన ఉద్యోగాలు తగ్గిస్తున్నామనీ ఆయన అన్నారు. అయితే యిందులో పిల్లలనంత బాధ తగ్గించాలన్నదే తమ సంకల్పమని ఆయన చెప్పారు.

# ప్రజాప్రతినిధులకు జాకిర్‌హుసేన్‌కృతజ్ఞత

## తన విజయం అధ్యాపకులపై గౌరవానికి చిహ్నమని వ్యాఖ్య

న్యూఢిల్లీ, మే 9 :

భారత రిపబ్లిక్‌కు తమను రాష్ట్రపతిగా ఎన్నుకొని, తమ యందు అచంచల విశ్వాసాన్ని వుంచిన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు డా. జకీర్ హుసేన్ నేడు కృతజ్ఞత ప్రకటించారు.

"విద్యావ్యాప్తికై శ్రమించాలని కంకణం గట్టుకొన్న ఒక ఉపాధ్యాయునికి దేశం యింతటి అత్యున్నత గౌరవాన్ని కలుగజేయటం అపూర్వం".

"జాతీయ జీవిత విధానంలో విద్యకు అత్యున్నత స్థానం కలదని నా ప్రజల భావించటం చేతనే యిట్టి గౌరవం నాకు లభించింది. జాతీయ ప్రయోజనాల సాధనకు విద్య ఒక్కటే అత్యంత ప్రాముఖ్యత గల సాధనమని ప్రజలు గుర్తించారు" అని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

### అన్నదొరై వ్యాఖ్య

మద్రాసు, మే 9 : "రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాలు, కాంగ్రెసు కూడ తమ అభ్యర్థులను చక్కగా నిర్వహించాయి. రాష్ట్రపతి పదవికి డా. హుస్సేన్ తగిన వ్యక్తి. ఉపరాష్ట్రపతిగా ఆయన హుందాగా ప్రవర్తించారు. ఆయనతో నాకు కొంత పరిచయం ఉన్నది. ఆయన హృదయవంతుడు. ఈ అత్యున్నత పదవిని హుందాగా ఆయన నిర్వహించ గలరనే నేను భావిస్తున్నాను" అని శ్రీ అన్నాదురై అన్నారు.

## సమాచార శాఖ పునర్వ్యవస్థీకరణ

### మద్రాసుప్రభుత్వం చర్యలు: డైరెక్టర్ల పదవులు రద్దు

మద్రాసు, మే 9 : సమాచార ప్రచార శాఖ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్ పదవులను రద్దుచేయాలని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించిందని సమాచార మంత్రి శ్రీమతి సత్యవాణిముత్తు నిన్న పత్రికా విలేకరులకు చెప్పారు.

సమాచార శాఖ ప్రజానీకానికి మరింత ఉపయోగకరంగా ఉండే విధంగా చేసే దృష్ట్యా సమాచార శాఖను పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వం సంకల్పించిందని మంత్రి అన్నారు.

జిల్లా ప్రచారశాఖ అధికారి పదవులు పన్నెండింటిని ప్రభుత్వం రద్దు చేస్తూ ఉత్తర్వులు చేసింది. వీటితో ఉన్న శాఖల ఉద్యోగులను వివిధ శాఖలలోనికి బదిలీ చేస్తారు.

స్టేషనరీ, ప్రింటింగ్, సాంఘిక సంక్షేమం శాఖలను కూడా పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వం సంకల్పించినట్టు శ్రీమతి సత్యవాణి ముత్తు తెలియజేశారు.

మద్రాసు ప్రభుత్వ రవాణా శాఖలో 14 గెజిటెడ్ అధికార పదవులను రద్దు చేశారు. చాలమంది సిబ్బందిని నిన్నటినుంచి తగ్గించడం జరిగిందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు. ఇది వ్యయకర్తన చర్యగా పేర్కొన్నారు. ఇందువల్ల పాలకు రెండు లక్షల రూపాయలు మిగులుతుంది. జాయింట్ ట్రాన్సుపోర్టు కమిషనర్ పదవిని కూడా రద్దుచేశారు.

# రామరాజ్య స్థాపనకు జాతి పునరంకితం కావాలి

## డాక్టర్ జకీర్‌హుస్సేన్ ఉద్బోధ: రాష్ట్రపతిగా ఎన్నుకొన్నందుకు కృతజ్ఞతా ప్రకటన

న్యూఢిల్లీ, మే 9 : నాపై విశ్వాసం ఉంచి ఉన్నతమైన భారత రిపబ్లిక్ రాష్ట్రపతి పదవికి నన్ను ఎన్నుకొన్నందుకు జాతి అంతటా— ప్రజా ప్రతినిధులకు, ప్రజలందరికీ— నేను కృతజ్ఞుడను అని డాక్టర్ జకీర్‌హుస్సేన్ నేడుతమనురాష్ట్రపతిపదవికి ఎన్నుకొన్నందుకుకృతజ్ఞత ప్రకటిస్తూ అన్నారు

"47 ఏండ్ల క్రితం జాతీయ విద్యకు జీవితంలో ప్రధానమైన దశను అంకితం చేయటానికి నిర్ణయించిన ఒక ఉపాధ్యాయుడికి, అత్యున్నతమైన పదవిని ఇవ్వటం చాలా గొప్ప గౌరవం చేసినట్టు కాగలదు. జాతి జీవనంలో విద్య విడదీయరాదని ప్రధానాంశం అనే సత్యం ప్రజలు గుర్తించటానికి ఇది చిహ్నమని భావిస్తున్నాను."

"నాయందు ఉండిన విశ్వాసానికి అరుదుగా ఉండేట్టు నిరంతరం ప్రయత్నిస్తాను అని హామీ యివ్వగలను. మహాత్మాజీ పాదాల వద్ద నా రాజకీయ జీవితాన్ని ఆరంభించాను.

ఆయన ఉపదేశమును అనుసరించుటకు ప్రయత్నించాను. ఇప్పుడు కొత్త అవకాశం ఉపయోగించుకొని గాంధేజీ సందేశం సాధించుటకు యత్నించిన లక్ష్యమునకు దేశప్రజలు నడిపించటానికి సాయశక్తులా కృషి చేస్తాను.— నిర్మల చేసిన, లక్ష్యం ఏ విధంగా మందిగా ఉండాలో దాని సాధన పద్ధతులూడ మంచిగా ఉండాలనే దీక్ష దుర్బలులు తమ్మవ స్థితిలో పున్నవారి పట్ల సానుభూతి, ప్రజల శాంతి, మహాజన సౌభ్రాతృత్వం స్థానాలకు తొలి పిట్టుగా భారతీయులలోని వివిధ వర్గాలలో జ్యం సాధించాలనే ఆదర్శం మీదే రామరాజ్యం అని గాంధిజీ ఒప్పుకొనేవారు. ఈ లక్ష్యానికి ప్రజలు నడిపించుటకు కృషి చేస్తాను అని డాక్టర్ జాకీర్‌హుస్సేన్ ప్రకటించారు.

అంతటా ప్రస్తుత గొలిపిస్తున్నది. మన ప్రాంతాలలో వ్యాపించిన దైన్యస్థితి మనకు చాలా బాధ కలిగిస్తున్నది. ఆహార కొరత తీవ్రంగా వస్తున్నది. ఆహార కొరత తీవ్రంగా వస్తున్నది. ఈ ప్రజా శ్రమలలో పాలుపంచుకోవటానికి మనం కలిసి ఐదేళ్లలో ఆదర్శ గ్రామాలు నిర్మించాలి. ఇప్పుడు కృషి చేయాలి.

ప్రజల బాధలను తొలగించే కృషికి మనం మన జీవితాలను పునరంకితం చేయాలి. రేపు ఉదయం 7 గంటలకు రాజఘాట్‌కు వెళ్ళి మహాత్ముని సమాధి వద్ద యీ కృషికి నా జీవితాన్ని పునరంకితం చేస్తాను.

మీరంతా దేశాన్ని పటిష్టం చేసి ప్రజలను సంతోష పూరితులను చేయటానికి మీ జీవితాలను పునరంకితం చేయగలరని ఆశిస్తున్నాను. విధి నిర్వర్తించుటకు ప్రతి వ్యక్తికీ పరమేశ్వరుడు శక్తి ప్రసాదించుగాక!"

—:o:—

## తైల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి

సమితి న్యూయార్క్, మే 8 : రానున్న పది సంవత్సరాలలోను భారత్ తన అవసరాలకు సరిపోయినంత తైలం ఉత్పత్తి చేయగలగుతుందని సోకియట్ భూగర్భ శాస్త్రవేత్త శ్రీ నికితా లంక్రిపిన్ ఎరిపెన్‌కో చెప్పారు.

## ప్రధాని అభినందన

(1 వ పేజీ తరువాయి)

డా. జకీర్‌హుస్సేన్ రాష్ట్రపతిగా ఎన్నికైనందుకు ప్రకటించగానే, ఆయన నివాస భవనానికి వెళ్ళి అభినందించిన వారిలో పార్టీ పెంటరీ వ్యవహారాల మంత్రి డా. రామ్‌సుభగ్ సింగ్ ప్రభృతులు, ఆ తరువాత ఆయనను ఆయన కుటుంబ సభ్యులు, సిబ్బంది అభినందించారు.

డా. హుస్సేన్‌ను ఆయన నివాస భవనం వద్ద కలుసుకున్నవారిలో శ్రీ సత్యనారాయణ సిన్హా, శ్రీ దినేష్‌సింగ్, శ్రీ జి. పి. పంత్, పార్లమెంటు సభ్యులు వున్నారు.

## బీహార్‌కు ఆంధ్రనుండి రి వంగడాల ఎగుమతి

### వాగెన్ల సప్లయిలో ప్రాధాన్యత: మామిడి పండ్లకుకూడా తగినన్ని వాగెన్లు ఏర్పాటు

విజయవాడ, మే 9 : మళ్లీ నాట్లుసీజన్ ప్రారంభం అయిలోపుగా యిక్కడినుండి బీహార్ రాష్ట్రానికి 1100 వాగన్ల వరివంగడాలు పంపడానికి రైల్వే అధికారులు వాగన్ల సప్లయి ఏర్పాట్లు చేస్తున్నారని, యీరోజు ఉదయం యిక్కడ దక్షిణ మధ్యరైల్వే విజయవాడ డివిజన్ సూపరింటెండెంట్ శ్రీ చోప్రా పత్రికా ప్రతినిధుల సభలో ప్రకటించారు. ఈ సభకు దక్షిణమధ్యరైల్వే పౌరసంబంధాల శాఖ అధికారి శ్రీ హెచ్. కె. బాక్సికూడా హాజరైనారు.

ఈ వరివంగడాలను ఎగుమతి చేయటానికి రైల్వేవాగన్లు కేటాయించటంలో అత్యంత ప్రాధాన్యత యివ్వబడుతోందని, అలాగే మామిడిపండ్లు తెడిపోకముందే ఎగుమతి స్థలాలకు చేరటానికి లాగా మామిడిపండ్ల ఎగుమతికి అవసరమైన వాగన్ల కేటాయింపుకు (ముఖ్యంగా ఢిల్లీ బొంబాయివంటి దూరపు ప్రాంతాలకు) కూడా సమాన ప్రాధాన్యత యివ్వబడుతోందని ఆయన ప్రకటించారు.

ఈ రెంటికి ఏమాత్రం సమ్మేళనం సంధించకుండా దక్షిణ మధ్య రైల్వే అధికారులు వాగన్లసప్లయి విషయంలో శ్రద్ధ తీసుకుంటున్నారని శ్రీ చోప్రా స్పష్టం చేశారు.

విజయవాడనుండి వరివంగడాలు, మామిడి పండ్లు, సిమెంటు, పొగాకు, తియ్యం, వంట దారు, ఎండుచిల రసు, బెల్లం మొదలైన సరుకులను ఎగుమతి చేయటానికి ఢిల్లీ, తూర్పు రైల్వే ప్రాంతాలనుండి కూడా ఖాళీవాగన్లను యిక్కడికి తరలిస్తున్నారని వివరించారు.

మొత్తం ఎగుమతి కావలసిన 1100 వరి వంగడాల వాగన్లలో యిప్పటికి 3 ప్రత్యేక గుడ్సురైళ్లు, అనగా 153 వాగన్లు వెళ్లాయి. 7 ప్రత్యేక గుడ్సురైళ్లలోనూ మొత్తం 473 వాగన్ల మామిడిపండ్లు యిప్పటికే యిక్కడినుండి ఎగుమతి అయినట్టు వివరించబడింది.

పాలకొల్లు, తీపువరం, తాడేపల్లిగూడెం, నిడదవోలు, ఆకివీడు స్టేషన్లనుండి వరివంగడాలు ఎగుమతి అవుతున్నాయి.

## ప్రతిపక్ష సభ్యులపై కాంగ్రెసు వత్తిడి

### రాజస్థాన్ శాసనసభలో జనసంఘ్ సభ్యుని విమర్శ

జైపూర్, మే 9 : కాంగ్రెసుపార్టీలో చేరవలసిందిగా కాంగ్రెసు నాయకులు తమపై వత్తిడి తెస్తారని జనసంఘ సభ్యుడు శ్రీ లక్ష్మణదేవాల్ నిన్న రాజస్థాన్ శాసనసభలో పేర్కొన్నారు.

కాంగ్రెసులో చేరవలసిందిగా ఇద్దరు రాష్ట్రప్రభుత్వ అధికారులు తమపై వత్తిడి తెస్తారని గవర్నర్ ప్రసంగానికి కృతజ్ఞతాతీర్మానం సందర్భంగా ప్రసంగిస్తూ ఆయన చెప్పారు. షెడ్యూల్డ్ కులాలు, లెగల అభివృద్ధి కాంక్షిస్తే కాంగ్రెసులో చేరవలసి ఉంటుందని కూడా ఒకమంత్రి చెప్పినట్టు ఆయన పేర్కొన్నారు.

ఈ అంశాలను పేర్కొంటూ, ఆయన గవర్నర్‌కు ఒక లేఖ వ్రాశారు. దాని నకలును సభ్యులకి అందజేశారు.

ఈ అంశంపై శ్రీ బైరాన్‌సింగ్ హామీకు సంబంధించిన అంశాన్ని ప్రస్తావించారు.

తీర్మానం రూపంలో ఇవ్వబడిందిగా సభ ఏతిస్థితిలోవున్న శ్రీ కేదారనాథ్ శ్రీ బైరాన్ సింగ్‌ను కోరారు.

అందులో ప్రాథమికంగా ఏదైనా కేసు ఉన్నదనితోస్తే దానిని సంఘానికి నివేదించడం జరుగుతుం దన్నారు.

# త్రిభాషాసూత్రం పట్ల ఆంధ్రప్రదేశ్ సుముఖత

## శ్రీ టి. వి. రాఘవులు ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మే 8 : ఆంధ్రప్రదేశ్ త్రిభాషా సూత్రానికి కట్టుబడి ఉంటుందనీ, త్రిభాషా సూత్రం గురించి నిర్ణయం తీసుకోటంలో ఆంధ్రప్రదేశ్ కూడా పాత్ర వహించిందనీ రాష్ట్ర విద్యామంత్రి శ్రీ టి. వి. రాఘవులు వేడిక్కడ ఉద్ఘాటించారు.

గత నెల ఢిల్లీలో విద్యా మంత్రుల సమావేశానికి హాజరయిన రాష్ట్ర విద్యా మంత్రి ఒక ప్రెస్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఎంత ప్రయత్నించినా, అఖిల భారత విద్యామంత్రుల సమావేశంలో త్రిభాషా సూత్రంపై అంగీకారానికి రాలేక పోయాం అన్నారు.

అయితే హిందీ అనుసంధాన భాషగా ఉండాలనే విషయం ఉత్తరాది రాష్ట్రాల మంత్రులు, దక్షిణాది రాష్ట్రాల మంత్రులు కూడా అంగీకరించారని ఆయన అన్నారు.

కేంద్ర విద్యామంత్రి రూపొందించిన త్రిభాషా సూత్రం మూలంగా విద్యా మంత్రుల సమావేశం త్రిభాషా సూత్రంగురించి చర్చించటం జరిగింది.

ఏ స్థాయిలో హిందీ అమలు చేయాలి అనే విషయంపై ప్రధానంగా బేధాభిప్రాయాలు పొడసూపినవని ఆయన అన్నారు.

ప్రాథమిక దశలోగాని, ఇంకా ముందుగా గానిచిన్న పిల్లలపై మూడు భాషల నేర్చవలసిన పెద్ద భారం పెట్టకూడదని కొందరు అభిప్రాయపడుతున్నారు. "అయితే ఆంధ్రప్రదేశ్ మాత్రం 5వ తరగతి నుండి హిందీ నేర్పాలి. అనే నిర్ణయం తీసుకోటంలో పాత్ర వహించింది. ఇదివరకే 5వ తరగతిలో హిందీ అమలు చేయటం అయింది. హిందీ బోధనకై రు 1 కోటి ఖర్చు చేస్తున్నది అని శ్రీ రాఘవులు వివరించారు. వచ్చే హిందీ పండితులను కూడా నియమించటం జరిగింది అని అన్నారు.

అధి. భారత స్థాయిలో జరిగిన విధాన నిర్ణయానికి మా రాష్ట్రం కట్టుబడి ఇదివరకే తదనుసారంగా వ్యవహరిస్తున్నదని అఖిల భారత విద్యామంత్రుల సమావేశంలో నేను స్పష్టం చేశాను.అని శ్రీ రాఘవులు పేర్కొన్నారు.

భాషా సూత్రంపై అందరికీ సమ్మతమైన నిర్ణయం తీసుకోడానికి వీలుగా, అన్ని అంశాలపై ఒక నెలలోగా సమగ్ర వివరిక సమర్పించుటకు 9 మందితో ఒక ఉప సంఘం ఏర్పాటయిందని అందులో తాము కూడా సభ్యులమని శ్రీ రాఘవులు పేర్కొన్నారు.

ఉప సంఘం సభ్యులు తమలో తాము కూడ చలిక్కొని అందరికీ ఆమోదయోగ్యమైన సూత్రం తయారు చేయటం సాధ్యమని నేను విశ్వసిస్తున్నాను అని ఆయన అన్నారు.

ప్రాథమిక, సెకండరీ స్థాయిలలోనే కాక కళాశాల స్థాయిలోను ప్రాంతీయ భాషలు బోధనా భాషలుగా ఉండాలని సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించబడిందనీ, కళాశాల స్థాయిలో ప్రాంతీయ భాషను బోధనా భాష చేయటానికి, విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు సముచితమైన నిర్ణయం గైకొన గలరనీ, అట్టి నిర్ణయం తీసుకొనటానికి వారే అర్హులైన అధికారులనీ ఆయన అన్నారు.

కొఠారీ కమీషను, ఉపాధ్యాయుల జీతాల స్కేళ్ల గురించి చేసిన సిఫారసు సమావేశం ఆమోదించి ఇందుకు కేంద్రం భారీగా ఆర్థిక సహాయం చేయాలని తీర్మానించిందనీ, అదనపు వ్యయం కేంద్రం, రాష్ట్రాలు 90:10 నిష్పత్తిలో భరించాలని కూడా స్పష్టంగా చేసిందనీ, ఆ విధంగా అందజేసే డబ్బు ప్రణాళికా కాలం దాటాక "ప్రణాళికేతర" "ప్రణాళికేతర" పథకాల క్రింద ఇవ్వబడాలని సూచించడం జరిగిందని అన్నారు.

విశ్వవిద్యాలయం విద్యార్థులు ఎస్. సి. పి. క్షణ యిచ్చిన పదిశాతం అందులోను తేకపోతే సెమిస్టర్ పద్ధతి కోర్ ఇచ్చబడితే అందులోను చేరటానికి వారికి స్వేచ్ఛనిస్తూ మరో తీర్మానం సమావేశంలో ఆమోదించబడిందని ఆయన పేర్కొన్నారు.

విద్యలో, పరిమాణాత్మకమైన పెంపు దంకంటె గుణాత్మకమైన అభివృద్ధికిపుక్కువ ప్రాధాన్యం ఇవ్వటం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

మంత్రిమండలి ఉపాధ్యాయుల పట్ల మంచి సానుభూతి గలదానీ, 10 శాతం వ్యయ కర్తనం జరిపే విషయంలో పాదుపుకంటె సౌకర్యానికి ఎక్కువ ప్రాధాన్యం యివ్వాలని ఆయన అ

## గంటల పంచాంగం

శ్రీ శ్వసంగనామ సం. వైశాఖ శు. పాడ్యమి : 1967 సం. మే 10 బుధవారం బుధ. పాడ్యమి రా. 10.16, కృత్తిక : రా. 2.19, వర్జ్యం : ప. 1.8 మొదలు 2.54 వరకు.

1967 వ సం. మే 11 గురువారం : గురు. విదియ : రా. 11.41, రోహిణి : తె. 4.17 వర్జ్యం: సా. 7.38 మొదలు 9.22 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ పథములకెల్లన్
(మహాభారతము)

శ్రీ శ్వసంగనామ సం. చైత్రశు. పాడ్యమి : బుధవారం

## కలెక్టర్లకు ఎక్కువ అధికారాలు

—:o:—

జిల్లా స్థాయి అభివృద్ధి వ్యవహారాలను గురించిన బాధ్యతలను నిర్ణయించే విషయంలో శ్రీ ఎం. టి. రాజు సంఘం నివేదిక బయటికి వచ్చిన అనంతరం నుంచి పంచాయతీరాజ్ వ్యవస్థ అధికారాలను తగ్గించడానికి ఏదో ప్రయత్నం జరుగుతున్న దన్న లక్షణం ఇటీవల హైదరాబాద్‌లో జరిపిన రాష్ట్ర పంచాయతీరాజ్ మండలి కార్యవర్గం సమావేశంలోను ఆ మండలి అధ్యక్షుడు శ్రీ వెంగళరావు చేసి ఉన్న ప్రకటనలోను అభివ్యక్తం చేయబడింది

ఎం. టి. రాజు సంఘం సిఫార్సులు ఏమిటో ఇంకా పూర్తిగా బయటికిరాకపోయినా, జిల్లా స్థాయిలో వ్యవసాయము, పరిశ్రమలు, సహకారము పంచాయతీరాజ్ శాఖలకు కలెక్టరును అధిపతి చెయ్యాలని ఆ సిఫార్సులలో సంకల్పించబడ్డింది. ఇందుకు అనుకూలంగా జిల్లా స్థాయి ఉద్యోగి వ్యవస్థలో గూడా మార్పులు జరగాలి గనుక శ్రీ ఎం. టి. రాజు సంఘం అందుకు సంబంధించిన సిఫార్సులను గూడా చేసింది. జిల్లాలలో సహకార సంస్థల రిజిస్ట్రార్లు, వ్యవసాయ డైరెక్టరు పంచాయతీరాజ్ కమిషనరు, పరిశ్రమల డైరెక్టర్లకు ఉండే అధికారాలను కలెక్టర్లకు అప్పగించి అకలెక్టర్ల పదవిని పటిష్టం చెయ్యడానికి అనుకూలంగా ఈ సూచనలు చేయబడినాయి

ఇంతవరకు ఈ వ్యవహారం సిబ్బంది చట్టానికి సంబంధించింది. గనుక, సిబ్బంది వర్గాలలో వారికి ఏమన్నా అసంతృప్తి కలగడం సహజం కాని ఈ నివేదికాంశాలంటూ కొన్ని విషయాలు బయటికివచ్చినతరువాత కూడా ఆ ఉద్యోగి వర్గంలో ఆ సిఫార్సులను గురించి ఉన్న అభిప్రాయాలు ఏ విధంగా ఉన్నదీ తెలియరాలేదు. కాని ఇన్ని అధికారాలను కలెక్టర్లకు ఇవ్వడం ఇన్ని కార్యక్రమాలపై కలెక్టర్లకు అధికారాలు సమకూర్చడం, అన్నింటికీ మించి జిల్లా అభివృద్ధి మండలులకు ఏర్పాటు చెయ్యాలనడం మొదలైన విషయాలు జిల్లా పరిషత్తుల అధ్యక్షులు మొదలైనవారికిష్టాన్ని, అయోమయమును కలిగిస్తూఉన్నాయి.

జిల్లా పరిషత్తులలో ప్రణాళికాస్థాయి సంఘాలుఉంటూ ఉండగా ఈ అభివృద్ధి మండలులు ఎందుకని వీరిప్రశ్న. ఈ జిల్లా పరిషత్తుల తాలూకు ప్రణాళికాస్థాయి సంఘాలనే జిల్లా అభివృద్ధి మండలులుగామార్చి, జిల్లాలోని శాఖాధికారులపై వానికే అధికారాలన్నీ సమకూర్చాలన్న వాదం ఇప్పుడు చేయబడుతుంది. కాని ఈ స్థాయి సంఘాలచరిత్ర ఇంతవరకు ప్రశస్తంగా లేదు. ముఖ్యమంత్రి చెపుతున్న దానినిబట్టి ఏ జిల్లాలో ఏమి జరిగిందో గూడా తెలియకుండాఉంది. ఇప్పటి బాధ్యతి ఎవరిమీదా లేదు. అంతా అగమ్యగోచరంగా తయారైపోయింది. అందువల్ల ఈ వ్యవహారంలో ప్రధానమైన అభివృద్ధి కార్యక్రమాల అమలు విషయమై ఎక్కడో ఒక చోట బాధ్యతను నిర్ణయించవలసి ఉంటుంది. ఎం.టి. రాజు సంఘం ఆ బాధ్యతను జిల్లా స్థాయిలో కలెక్టర్ల యందు ఉంచాలని సిఫార్సు చేసింది.

జిల్లా పరిషత్తులే ఈ పని చేయగల స్థితిలో ఉంటే, ఇప్పుడు ప్రభుత్వానికి ఇటువంటి అలోచన చేయవలసిన అవసరంఏర్పడేది కాదు. ఇప్పుడు జిల్లా పరిషత్తు అధ్యక్షులలో కొందరు—ప్రభుత్వం ఈ పరిషత్తులకు తగినన్నిధనాన్ని సమకూర్చలేకపోయింది గనుక ఏమి చెయ్యడానికీ లేకపోయింది అన్న పద్ధతిలో మాట్లాడుతున్నారు. ఇప్పట డబ్బు, డబ్బు ఖర్చు పెట్టడము ప్రశ్నకాదు. ఫలితాలు ఏమిటని? ప్రజలకు ఎంతవరకు ఆ ఫలితాలు అందాయని? ఈ ప్రశ్నలకే సమాధానం కుదరడం లేదని ముఖ్యమంత్రి అంటున్నారు.

అడిగాక ఇప్పట జిల్లా పరిషత్తులకు ఉన్న అధికారాలు గాని, ఆ పరిషత్తుల చేతుల్లో ఉండే తదితర కార్యక్రమాలు గాని, వాని ప్రాముఖ్యంగాని ఏమి తగ్గించబడటం లేదు. ఇప్పుడు ఈ పరిషత్తులు నిర్వహిస్తూఉన్న తక్కిన కార్యక్రమాలన్నీ ఆ పరిషత్తుల చేతుల్లోనే ఉంటాయి అంతేగాక జిల్లా కలెక్టరు గూడా తాను రూపొందించే జిల్లా ప్రణాళికను పరిషత్తు తాలూకు ప్రణాళికా స్థాయి సంఘానికి నివేదించవలసి ఉంటుంది. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు కూడా జిల్లా అభివృద్ధి మండలిలో సభ్యుడుగా ఉంటారు. ఈ ప్రణాళిక జిల్లా అంతికూ సంబంధించింది గనుక కలెక్టరు తయారు చేసిన ప్రణాళికను దర్శించేందుకు గాను అస్థాయి సంఘం సమావేశానికి పంచాయతి సమితుల అధ్యక్షులను కూడా ఆహ్వానిస్తారు ఇదిలంతా ఇట్లా జరిపిస్తుండు-జిల్లా పరిషత్తులకు ఉన్న అధికారాలను ఈ ఏర్పాట్లు తగ్గిస్తున్నట్లు చెప్పడానికే వీలుకలిపించదు.

రాష్ట్ర ప్రణాళికకున్నూ, జిల్లా ప్రణాళికకున్నూ అనుబంధము, సంబంధము ఉంటుంది గనుక, కలెక్టర్లు జిల్లా అభివృద్ధి మండలులకధ్యక్షులుగా, రాష్ట్ర అభివృద్ధి మండలికి కూడా నివేదిక సమర్పించవలసి ఉంటుంది. జిల్లా ప్రణాళికలు సరిగ్గా అమలు జరక్కపోతే, అందుకు కారణాలు గూడా కలెక్టర్లు వివరించవలసి ఉంటుంది. అయితే జిల్లా ప్రణాళికలను రూపొందించడం దగ్గరే గాక, అమలు పరిశీలన మదింపు దగ్గర కొరదలాల సమీక్ష దగ్గర కారణాల నిర్ణయం దగ్గర కూడా జిల్లాపరిషత్తుల తాలూకూ ప్రణాళికా స్థాయి సంఘాలకు కొంత ప్రమేయం కిల్పిస్తే, అప్పుడు [illegible] కలిపిస్తున్నది.

# గ్రామ సీమలలో ఆధునిక అభివృద్ధి పద్ధతులు: హైద్రాబాదులో పరిశోధన

మార్పు అనేది వర్తమాన దేశాలలో ఒక ముఖ్యనినాదం. అయితేమార్పుకుపోవడమిచ్చే కారణాలుఏమిటో మార్పుకి ఆవరోధంగా ఉండే పరిస్థితులేమిటో చాలా తక్కువమందికి మాత్రమే తెలుసు.

ఈవిషయం అవగాహన అయ్యేట్లు చేయడానికి నేడు అంతర్జాతీయంగా ఒకగొప్పకృషి జరుగుతున్నది. మూడు వర్తమాన దేశాలలో—భారత్, నైజీరియా, బ్రెజిల్— ఏకకాలంలో ఒక పరిశీలనను నిర్వహిస్తున్నారు. మిషిగన్ స్టేట్ యూనివర్శిటీ ఈపరిశీలనను సమన్వయపరచే కృషి నిర్వహిస్తున్నది.

ఇండియాలో సమాజాభివృద్ధి జాతీయ సంస్థ (ఎన్. ఐ. సి. డి.) అధ్వర్యాన ఈకృషి జరుగుతున్నది. ఈసంస్థ కార్యాలయం హైదరాబాద్‌కి పదిమైళ్లదూరంలో గల రాజేంద్రనగరంలో ఉన్నది. జాతీయాభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యంగా అధికారోత్పత్తి, ప్రజారోగ్యం, కుటుంబ నియంత్రణ రంగాలలో ఇండియాలోనూ, ఇతర దేశాలలోనూ ముమ్మరంగా కొనసాగించటంలో ఈకార్యక్రమం తోడ్పడుతుంది.

సమాజాభివృద్ధి జాతీయ సంస్థ కార్యాలయంలో వాకిళ్లపై తగిలించి ఉండే అనేకబోర్డులను చూచినవుడు అధికార్ల సంభాషణలను విన్నప్పుడు, "విస్తరణ" అన్న మాటకు అధిక ప్రాముఖ్యం కనబడుతుంది. "గ్రామీణప్రాంతాలలో సృజనాత్మక నూతన విజ్ఞానవిస్తరణ" అనే పేరుతో 1966లో మూడేళ్ల పరిశీలనా కార్యక్రమం ఒకదాన్ని ప్రారంభించారు. ఎన్. ఐ. సి. డి. భారతప్రభుత్వం, మిషిగన్ స్టేట్ యూనివర్శిటి, అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యు. ఎస్. ఏ. ఐ. డి.)కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి.

ప్రొఫెసరు ఫ్రెడరిక్ పి. స్టీజెల్ (పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్శిటీ) డాక్టర్ ప్రదీప్తారాయ (ఎన్.ఐ.సి.డి.లో సోషియాలజీ డైరెక్టరు) ఈకార్యక్రమ నిర్వహణలో తోడ్పడుతున్నారు. బవులింగ గ్రీన్‌స్టేట్ యూనివర్శిట (ఒహియో)కిచెందినప్రొఫెసర్ జోసెఫ్ఎ. కిప్లిన్, మిషిగన్ స్టేట్ యూనివర్శిటికి చెందిన జేమ్స్ పి. బెలర్మెయర్‌అనే, మరిద్దరు అమెరికాన్లు ఈసంస్థలో పని చేస్తున్నారు. ఎన్. ఐ. సి. డి. లో మొత్తం 20 మంది దాకా నిపుణులు పని చేస్తున్నారు.

వ్యవసాయ, ప్రజారోగ్య, కుటుంబనియంత్రణం రంగాలలో పనిచేసేవారుల్లను పరిశీలించటం, వారుల్లను శీఘ్రగతిని పనిచేసే మార్గాలను అన్వేషించటం ఈకార్యక్రమ ప్రధానలక్ష్యం అని డాక్టర్ రాయ్ అన్నారు.

ఇదిమూడు దశల కార్యక్రమం. మొదటి దశలో, మూడు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్— గ్రామాలు తిరిగి పని చేయవలసి ఉంటుంది. గ్రామీణ స్థాయిలో మార్పు ఫలితాలను పరిశీలించటం జరుగుతుంది. గత సెప్టెంబరు— డిసెంబరు మాసాలలో స్థానిక భాష తెలిసిన నల్గురు పరిశోధన కార్యకర్తలు ప్రతిరాష్ట్రంలోనూ 36 గ్రామాలను సందర్శించారు. గ్రామీణ ప్రముఖులను, అభివృద్ధి కార్యక్రమాలలో పని చేస్తున్నవీబ్బందిని వీరు కలుసుకొని ఇంటర్వ్యూ చేశారు. ఇట్లా నూరు పైచిలుకు గ్రామాలలో మొత్తం వెయ్యిమందిని ఇంటర్వ్యూ చేయటం జరిగింది. ఈఇంటర్వ్యూల ద్వారా సేకరించిన సమాచారాన్ని ప్రస్తుతం పరిశీలిస్తున్నారు. మే నెలలో నివేదిక తయారు కాగలదనుకొంటున్నారు.

రెండవదశలో కర్షకులలో అభివృద్ధి కరమూర్పులు తీసుకు రాగల మార్గాలను అన్వేషిస్తారు. ఈసందర్భంలో కూడా రైతులలో ఇంటర్వ్యూలుజరుపుతారు. మొదటి దశలో ఎంచుకొన్న గ్రామాలలోని రైతులలో ఈ ఇంటర్వ్యూలు చేస్తారు. ఈ యేడు డిసెంబరు వరకు ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

ఈమూడు జాతీయ పథకాలకు సంబంధించిన నాయకులు మిషిగన్ స్టేట్ యూనివర్శిటి పథకపు ప్రముఖులతో బ్రెజిల్‌లో ఆగస్టు—సెప్టెంబరు మాసాలలో సమావేశంజరుపుతారు. ఆయా పథకాలలో జరిగిన అభివృద్ధి గురించి వీరు ఈసమావేశంలో సమీక్ష జరుపుతారు. ఇది రెండవసారి జరుగుతున్న సమావేశం. మొదటి సమావేశం గత సంవత్సరం మిషిగన్‌లో జరిగింది.

ఆఖరిదశలో, ఈకార్యక్రమాల వల్లవచ్చిన మార్పును ప్రత్యక్షంగా పరిశీలిస్తారు. కొన్ని గ్రామాలలో నూతన పద్ధతులను అవలంబించేట్టు చేయటానికి ప్రోత్సాహములవల్ల కలిగే ఫలితాలను పరిశీలించి, అట్టి ప్రోత్సాహాలు లేని గ్రామాలలో వీటిని పోల్చి పరిశీలిస్తారు.

పాతఆచారాలను పాటిస్తున్న సమాజాలలో ఆధునిక పద్ధతులు అవలంబించే టట్లుచేయటానికి పట్టం సాంకేతిక పరిజ్ఞానం ఉన్నంత మాత్రాన చాలదని గుర్తించిన ఫలితంగా ఈ కొత్తరకం విస్తరణ పథకాన్ని తలపెట్టటం జరిగింది. రైతులు, గృహిణులు ఈపరిజ్ఞానాన్ని అర్థం చేసుకొని, వినియోగించుకొనేట్లు చేసినప్పుడే కావలసిన మార్పు వస్తుంది.

విజ్ఞానం— మార్పుల పద్ధగల ఈఅంతర్జాతీయ ప్రయోగాలకి పరిశీలనలు జరిపే అందుకు తరుణోపాయాన్ని ఆలోచించవలసి ఉన్నది.

ఇందుకుగాను ఎంచుకొన్న ఈమూడుదేశాలకు భవిష్యత్తు ఉనికి దృష్ట్యా ఈకార్యక్రమం ఫలితాలు అనేక పొరుగు దేశాలకు కూడా ప్రయోజనకారి కాగలవు. ఈపథకం క్రింద సేకరించిన సమాచారాన్ని మిషిగన్ యూనివర్శిటీఅన్ని దేశాలకు పంపిణీ చేస్తుంది. యు. ఎస్. ఏ. ఐ. డి. ఇందుకు అవసరమైన ధన సహాయం చేసింది.

ఎన్. ఐ. సి. డి. కేంద్రప్రభుత్వ లోద్బాటులో పనిచేస్తున్న స్వతంత్రసంస్థ. సమాజాభివృద్ధి విషయాలలో శిక్షణ కేంద్రంగా కూడా ఈసంస్థ పనిచేస్తున్నది. ఉన్నతాధికారులకు, శాసనసభ్యులకు, అభివృద్ధి పథకాలలో పనిచేస్తున్న ఇతర కార్యకర్తలకు నెలరోజుల శిక్షణ తరగతులను ఈసంస్థ నిర్వహిస్తుంది. సమాజాభివృద్ధిలో నూతన భావాలను సేకరించి అందజేయటంలోనూ ప్రోత్సాహకారాల అందజేయటంలోనూ తోడ్పడుతుంది.

## అమెరికా గూఢచారి విమానాలు

ఇజ్వెస్టియా హెచ్చరిక

మాస్కో, మే 8: రాష్ట్ర సరిహద్దుల్లో ఎగిరే గూఢచారి విమానాలను సోవియెట్ ప్రభుత్వం రాడార్ల సహాయంతో జాగ్రత్తగా గమనిస్తున్నదని సోవియెట్ ప్రభుత్వ వార్తా పత్రిక ఇజ్వెస్టియా ఈరాత్రి ఒక వ్యాసంలో వ్రకటించింది.

రెండవ ప్రపంచ యుద్ధం ముగింపుకు సంబంధించిన 22 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రచురింపబడిన పై వ్యాసం, సోవియెట్ గ్రౌండు స్టేషన్‌ల మధ్య జరిగే సంభాషణలను వినే ఉద్దేశ్యంతో రష్యా సరిహద్దులలో ఎగిరిన విమానం గురించి పేర్కొన్నది. "బహుశా పెద్దఎత్తునుంచి ఏమయినా దృశ్యాలను పాటో తీయాలని ఆ వైమానికుడు భావించాడేమో" అని పత్రికలోవ్యాసం పేర్కొన్నది.

విమానాలు ఎవరిలో ఎక్కడికో, ఎటు వంటివో, అన్నీ మాకు తెలుసు, కాల్ సిగ్నల్సు తదితర విషయాలు గ్రహించగలం అని వ్యాసం పేర్కొన్నది.

అయితే 1960 లో రష్యా కూల్చివేసిన రెండు అమెరికా గూఢచారి విమానాల సంగతి ఆ వ్యాసం ప్రస్తావించలేదు.

—:o:—

## శ్రీమతి ముఖర్జీ

న్యూఢిల్లీ, మే 9: జాతీయ పొదుపు విషయాల కేంద్ర సలహా బోర్డు అధ్యక్షురాలిగా పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి ముఖర్జీ పదవీస్వీకారం చేశారు.

ఈ పథకం కొంతవరకు సంపన్నులయి ఇప్పుడు ఇందుకు గురించి ప్రాదుర్భావం చెందిన ఆసామాలు కొంతవరకు తీరిపోగల సావకాశం లభిస్తుంది

ఇప్పుడు ప్రభుత్వం వారు కొన్ని స్వల్పమైన మార్పులతో ఆమోదించారు. ప్రభుత్వ ప్రతినిధి ఈ విషయాన్ని తెలుపుతూ చెప్పిన వివరణలో ఆ స్వల్పమైన మార్పులేమోమాత్రం వివరించలేదు. ఏమైనా, యిప్పుడిరాష్ట్రంలో అన్ని జిల్లాలలోను అభివృద్ధిపనులనిషయంగా ఏర్పడి ఉన్న పరిస్థితులను బట్టి ప్రస్తుతానికి ఈ ఏర్పాటు సంగీకరించి అది ఎట్లా అమలు జరుగుతుందో చూడటంలో దోషం ఏమి లేదని చెప్పాలి. జిల్లా పరిషత్తుల తరఫున వాదించిన వారిలో ఒకరు అన్ని అధికారాలు జిల్లా పరిషత్తులకు ఇచ్చి, ఒక్క సంవత్సరంపాటు పని ఎట్లా సాగేది చూడటం బాగుంటుంది కదా అన్నారు. ఆ పనిని ఇప్పుడు ఈ పథకంద్వారానే అనుసరించి ఎందుకు చూడరాదో, అర్థం కాకుండాఉంది. ఇప్పట జిల్లా అభివృద్ధి, తద్వారా రాష్ట్ర అభ్యుదయం ముఖ్యంగాని, అధికారాలు వానిని గురించిన ఆవేశాలు ముఖ్యంకాదని ప్రతి ఒక్కరూ గ్రహించవలసిన అవసరం కలిగిస్తున్నది.

# ఆగ్నేయ ఆసియాకు చైనా ప్రబల శత్రువు

## విదేశాంగమంత్రి చాగ్లా అభిభాషణ

సింగపూర్, మే 9:

ఆగ్నేయ ఆసియాకు చైనాను ప్రధాన శత్రువుగా భారత్ పరిగణిస్తోందని భారత్ విదేశాంగమంత్రి శ్రీ ఎం.సి. చాగ్లా నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

చైనా విస్తరణను అరికట్టడానికి ఆగ్నేయ ఆసియాకు భారత్ చేయగలిగినపనులన్నింటా సంతోషపూర్వకంగా చేస్తుందని శ్రీ చాగ్లా అన్నారు.

సింగపూర్, మలేసియాలలో అయిదారు రోజుల పర్యటనకు శ్రీ చాగ్లా గత రాత్రి ఇక్కడకు వచ్చారు. ఆగ్నేయ ఆసియా ఆర్థిక కాభివృద్ధికి భారత్ పూర్తిగా సహకరిస్తుందని పత్రికా విలేకరుల గోష్ఠిలో శ్రీ చాగ్లా పేర్కొన్నారు.

ఇండోనేసియా తదితరదేశాలు సూచించిన ఆగ్నేయ ఆసియా ప్రాంత సహకార కార్యక్రమంలో, తన పాత్రను నిర్వహించవలసిందిగా భారత్‌ను కొరినట్లయితే భారత్ తన పాత్రనిర్వహణకు సంసిద్ధంగా ఉంటుందన్నారు. మమ్ములను కోరడం జరగకపోయినా సంస్థతో సహకరించడానికి మేముఎల్లప్పుడు సంసిద్ధంగా ఉంటాము అని ఆయన అన్నారు.

మూడు నెలల క్రితం ఇండోనేసియా, థాయ్‌లాండ్, బర్మాలను శ్రీ చాగ్లా సందర్శించారు.

ప్రస్తుతం మలేసియా, సింగపూర్‌లను సందర్శిస్తున్నారు. ఈ ప్రాంతంలోని దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించాలన్నది భారత్ అభిమతమని, తద్వారా అభివృద్ధికి దోహదం జరుగుతుందని ఆయన అన్నారు.

సింగపూర్ విదేశాంగమంత్రి శ్రీ రాజరత్నం భారత హైకమిషనర్ శ్రీ సురేంద్ర సింగ్ అరిరాజపూర్‌లు విమానాశ్రయంలో శ్రీ చాగ్లాకు స్వాగతం చెప్పారు.

ఆగ్నేయ ప్రాంతంలో ఆర్థికబలాన్ని పెంపొందించే విధంగా విస్తరణకు పంచి సహాయం అన్నారు. సైనిక ఒప్పందాల కంటె పంచి సహాయాలున్నాయి.

ఆగ్నేయ ఆసియాలో సైనిక కూటాలను సైనిక ఒప్పందాలను ఆయన వ్యతిరేకించారు. సైనిక కూటాలు ఒప్పందాలవల్ల ఉద్రిక్తత గండర గోళం పెరుగనేమే అందుకుకారణం

వియత్నాం యుద్ధానికి పరిష్కారం చర్చల ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ఎంతత్వరలో ఉభయ పక్షాలను చర్చావేదిక దగ్గరకు కూపిస్తే ప్రపంచానికి అంత శ్రేయస్కరమన్నారు.

ఉత్తరవియత్నాంపై అమెరికావిమానదాడులు విలువుడలచేస్తే సంప్రతింపులు జరుపడానికి తగిన వాతావరణం వెలకొన గలదన్నారు.

విమాన దాడులు కొనసాగినంత వరకు ఉభయవియత్నాంలకుఅవకాశంతక్కువఅన్నారు ఉత్తర వియత్నాంపై విమాన దాడులు ఎంత ఎక్కువగా జరిపితే అంత ఎక్కువగా చైనా జోక్యానికి అవకాశం కలదన్నారు. దక్షిణ వియత్నాం జాతీయ విమోచన దళం దక్షిణాన పనిచేస్తున్న రాజకీయ పార్టీ.

సింగపూర్, మలేసియాలలోను తమ పర్యటన సుప్రీమ్ కౌన్సిల్ సభ్యులు, ఈ దేశాలతో తుకుకు సమస్యలు లేకపోవటం దేశాలమధ్య సదవగాహన పెంపొందించడానికి ఈ పర్యటన జరుపుతున్నామని శ్రీ చాగ్లా పేర్కొన్నారు. ఆగ్నేయ ఆసియా అభివృద్ధికి సహాయం చేయాలని భారత్ వాంఛిస్తున్నదని ఆయన స్పష్టపరిచారు. అనేక సమస్యల పట్ల దృష్టికోణంలో భారత్ చైనాలకు సామ్యంఉందని శ్రీ చాగ్లా అన్నారు.

బహుముఖ విషయంలోను వివిధ జాతుల విషయంలో ఉభయులకు విశ్వాసం కలదన్నారు. మానవ ప్రతిష్ఠ ఉద్ధరణ విషయంలోను ఉభయులకు విశ్వాసం కలదన్నారు. ఆరు వారం శ్రీ చాగ్లా కౌలాలంపూర్ వెడతారు.

నేడు ప్రధాని పకౌనోయా విదేశాంగ మంత్రి శ్రీ రాజరత్నంతోను ఆయన వర్గులు జరుపుతారు శ్రీ టి. ఎన్. కౌల్ ఆయన వెంట ఉంటారు.

## శ్రీ కె. ఎల్. నరసింహం కాలధర్మం

గుంటూరు, మే 9— ఆంధ్ర రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకులు శ్రీ కె. ఎల్. నరసింహం (ఎం. ఎల్. సి) నేడు గుండెపోటువల్ల ఇక్కడ కాలధర్మం చెందారు. వీరి వయసు 56. వీరు అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్ సభ్యులు.

## రాష్ట్రపతి ఎన్నిక

(1వ పేజీ తరువాయి)

160 వోట్లుకాగా, శ్రీ సుబ్బారావుకు 125 వోట్లువచ్చాయి. ఇక్కడ వోటువిలువ 109.

## పశ్చిమబెంగాల్‌లో డాక్టర్ హుసేన్‌కే మెజారిటీ

ప్రతిపక్షాలవారు తమ అభ్యర్థికే ఎక్కువ వోట్లు రాగలవని ఆశించిన పశ్చిమ బెంగాల్‌లో కూడా కాంగ్రెసు అభ్యర్థి డాక్టర్ జాకీర్ హుస్సేన్‌కే మెజారిటీ లభించింది. డాక్టర్ హుస్సేన్‌కు 137 వోట్లు రాగా, శ్రీమద్బారావుకు 125 వోట్లు వచ్చాయి. చిట్టచివర లెక్కించినది పశ్చిమ బెంగాల్ వోట్లనే.

శ్రీ సుబ్బారావుకు కాంగ్రెసు సభ్యుల నుంచి ఒక్క ఆంధ్ర మినహా మరేరాష్ట్రం నుంచి ప్రతిపక్షాలవారు ఆశించినంతగా వోట్లు రాలేదు. ఆంధ్రప్రదేశ్ కాకుండ సభలో కాంగ్రెసు సభ్యుల సంఖ్య 163 కాగా, డాక్టర్ హుస్సేన్‌కు 150 వోట్లుమాత్రమే లభించాయి. కాని పంజాబ్‌లో కాంగ్రెసువారు తమ అభ్యర్థికి 45 వోట్లు రాగలవని ఆశించినా వీరికు 55 వోట్లు వచ్చి 10 వోట్ల మెజారిటి రావడం మరొక విశేషం.

మద్రాసు రాష్ట్రంలో నలుగురు ప్రతిపక్ష సభ్యులు, హర్యానాలో ముగ్గురు ప్రతిపక్ష సభ్యులు కాంగ్రెసు అభ్యర్థికి వోటు చేశారు.

ఒరిస్సాలో ఇద్దరు కాంగ్రెసు సభ్యులు గుజరాత్‌లో ఇద్దరు కాంగ్రెసు సభ్యులు ప్రతిపక్ష అభ్యర్థికి వోటు చేశారు. మహారాష్ట్రంలో కూడా నలుగురు ప్రతిపక్ష సభ్యులు కాంగ్రెసు అభ్యర్థికి వోటు చేసినట్లు కనిపిస్తున్నది.

వోట్లు లెక్కింపు సమయంలో రాష్ట్రపతి ఎన్నికలో పోటీపడిన శ్రీ చంద్రజిత్ యశ్వీ, శ్రీ బ్రహ్మానంద పాండే పోజారైనారు.

బ్యాలెట్ పెట్టెలను నేటి ఉదయంవరకు న్యాయవాదులు, ఎన్నికల ప్రధానాధికారి శ్రీ కె. వి. కె. సుందరం, ఇతర అధికారి శ్రీ రాజగోపాలన్ సమక్షంలో తెరచారు.

## 10—5—67 బుధవారం

శకం 1889 వైశాఖ మాసం 20

### మేషం

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. భరణీనక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

### వృషభం

వృత్తి వ్యాపారాల్లో ఇదివరకు ఏర్పడిన చికాకులు తొలగిపోతాయి. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కృత్తికా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

### మిథునం

అన్ని వ్యవహారాల్లోను ఆకస్మికంగా చికాకులు ఏర్పడతాయి. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. దైవ కార్యాలు నెరవేరతాయి. ఆర్ద్రానక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

### కర్కాటకం

వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. సహోద్యోగులతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సంతానవాడికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. పుష్యమీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

### సింహం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. సోదరులతో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు. పుబ్బా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

### కన్య

ఇదివరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. ఉత్తరా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

### తుల

వృత్తి వ్యాపారాల్లో ఆందోళన కలిగించే పరిస్థితియేర్పడుతుంది. ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి వదలివేయడం మంచిది. ప్రయాణాల్లో శ్రమ అధికంగా ఉంటుంది. స్వాతి నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

### వృశ్చికం

ఫలితం మాట యెలాగ ఉన్నా, ప్రయత్నించిన ప్రతిపనీ మలుపుగా నెరవేరుతుంది. వృత్తిలో మీ తాతనాపకాశాలు లభిస్తాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

### ధనుస్సు

ఇతరులమీద ఆధారపడి యే వ్యవహారాలూ ప్రారంభించడం తగదు. వృత్తిలో కొత్త వారి పోటీ యెదుర్కోవలసి వస్తుంది. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. మూల నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

### మకరం

వ్యాపారంలో మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. సాహిత్య కళా రంగాల్లో మీ కృషి రాణించగలదు. ఉత్తరాషాఢా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

### కుంభం

సామాన్యమైన వ్యవహారాలకు కూడా విశేషమైన ప్రయత్నం చేయవలసివస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. పుణ్యకార్యాలు చేస్తారు. శతభిషా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

### మీనం

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సహోదరులతో కూడిన వ్యవహారాలు స్వల్పంగా లాభించగలవు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిష్ఠాలు బలపడగలవు. రేవతీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

—మహీ

# లేఖలు

## ఆయుర్వేద వైద్యులు - ఆధునిక వైద్య శిక్షణ

ఆర్యా!

ప్రస్తుతము మన రాష్ట్రములో ప్రభుత్వమువే గుర్తించబడిన రెండు ఆయుర్వేద కళాశాలలు కలవు. అవి విజయవాడలోని శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాల మరియు గుంటూరులోని శ్రీ రామదాసాన ఆయుర్వేద కళాశాల. కర్మపదార్థాలు గూడ కనీసము 4 సం.లు ఆయుర్వేదము నభ్యసించి కృతకృత్యులైనవారికి యీ కళాశాల యాజమాన్యము వారు ఆయుర్వేద డిప్లమాలను యిచ్చు చున్నారు. యీ డిప్లమాలను ప్రభుత్వము గుర్తించి వీరిని "బి" క్లాసు వైద్యులుగా పరిగణించుచున్నది. ఈ రెండు కళాశాలలందుండు ఆధునిక వైద్యమునుకూడ కొంత వరకు బోధించుచున్నారు.

పూర్వపు మదరాసు రాష్ట్రమున్నప్పుడు మదరాసులో యల్. ఐ. యం. కళాశాల స్థాపించబడియుండెను. పైన పేర్కొన్న రెండు ఆయుర్వేద కళాశాలల నుండి ఆయుర్వేద డిప్

# ★ మార్కెట్ ధరలు ★

## వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, మే 9 విజయవాడ రీజియల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు ఉత్పత్తి దరుల నుండి కొనుగోలు చేసిన 8-5-67 నాటి టోకుధరలు. (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220పౌండ్లు)

### ధాన్యం

| | | |
|---|---|---|
| వంబర్లు. క్రొత్తవి | 75 కి. | 100 కి. |
| విజయవాడ రు. | 37.13 | 49.50 |
| కాకినాడ | 37.13 | 49.50 |
| చిత్తూరు | — | — |
| అక్కుల్లు : | | |
| విజయవాడ | 31.13 | 41.50 |
| తాడేపల్లిగూడెం | 31.13 | 41.50 |
| కాకినాడ | 31.13 | 41.50 |
| ఆముదాలవలస | — | — |
| నువ్వుకృష్ణ కొబ్బరికలు : | | |
| తాడేపల్లిగూడెం | 34.13 | 45.50 |
| నువ్వులు : | | |
| ఆముదాలవలస | — | — |
| మొలకొలుకులు | | |
| నెల్లూరు | 37.13 | 49.50 |

### మిల్లు బియ్యం

| | |
|---|---|
| వంబర్లు క్రొత్తవి | 100 కి. |
| విజయవాడ | 78.02 |
| కాకినాడ | 78.02 |
| అక్కుల్లు : | |
| విజయవాడ కొత్తవి | 65.82 |
| తాడేపల్లిగూడెం | 65.82 |
| కాకినాడ | 65.82 |
| ఆముదాలవలస | — |
| నువ్వు కృష్ణ కొబ్బరికలు : | |
| తాడేపల్లిగూడెం | 71.93 |
| వంబర్లు : చిత్తూరు | — |
| నువ్వులు : ఆముదాలవలస | — |
| మొలకొలుకులు : (నెల్లూరు) | 78.02 |

### వేరుశనగ

| | |
|---|---|
| కాయలు (విజయవాడ) | 121.73 |
| నంద్యాల | — |
| ఆదోని | 155.62 |
| విజయనగరం | — |
| నువ్వు (విజయవాడ) | 187 50 |
| నంద్యాల | — |
| ఆదోని | 208.00 |
| విజయనగరం | — |
| నూనె (విజయవాడ) | 427.60 |
| నంద్యాల | — |
| ఆదోని | 420.00 |
| విజయనగరం | — |

### ఆపరాలు

| | |
|---|---|
| కందులు (విజయవాడ) | 102 00 |
| గుంటూరు | 10[illegible].00 |
| ఆముదాలవలస | — |
| పెసలు (విజయవాడ) | 148 00 |
| గుంటూరు | 112.00 |
| ఆముదాలవలస | — |
| పెసలు (విజయవాడ) | 124 00 |
| గుంటూరు | 127.00 |
| ఆముదాలవలస | — |
| నిజామాబాద్ | — |
| శనగలు (విజయవాడ) | 150.00 |

### జొన్నలు

| | | |
|---|---|---|
| అనంతపురం | తెల్లవి : | 58.50 |
| నంద్యాల | పచ్చవి : | — |

### బెల్లం

| | | |
|---|---|---|
| తునిలో | మొదటిరకం | — |
| | మూడవరకం | — |
| పిఠాపురం | మొదటిరకం | 145.00 |
| | మూడవరకం | 125.00 |
| చిత్తూరు | మొదటిరకం | 130.00 |
| | మూడవరకం | 105.30 |
| తాడేపల్లిగూడెం | మొదటిరకం | — |
| | రెండవరకం | — |
| అనకాపల్లి : | మొదటిరకం | 150.00 |
| | మూడవరకం | 130.00 |

### జీడిపప్పు

| | | |
|---|---|---|
| వేటపాలెం : | అమెరికన్‌రకం | — |
| | ఇండియన్ | — |
| | బద్దలు | — |
| | ముక్కలు | — |

### మిర్చి

| | | |
|---|---|---|
| గుంటూరు : | జి. 2. ఒకటవరకం | 240.00 |
| | జి. 2. 2వ రకం | 330.00 |
| | జి. 2 వర్లరకం | — |

### చింతపండు

| | | |
|---|---|---|
| పిఠాపురం : | 1 వ రకం | 380.00 |
| | 2 వ రకం | 280.00 |
| చిత్తూరులో | | 600.00 |
| మదనపల్లి : | | — |

### నెయ్యి

| | పల్లాలు | దేశవాళి |
|---|---|---|
| ఒంగోలులో : | | 880.00 |
| గుంటూరులో | 900.00 | 910.00 |

### కొబ్బరికాయలు

| | | |
|---|---|---|
| (వెయ్యింటికి ధరలు) | కొత్తవి | పాతవి : |
| విజయవాడ | 375.00 | — |
| రాజమండ్రి | — | — |
| పాలకొల్లు | — | — |

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3. Editor : S. Sambha Prasad, Phone : Vijayawada 5667 5226.

## పశువు

| | | |
|---|---|---|
| దుగ్గరాలలో : | కన్నులు | 126.00 |
| | కొమ్మూరు | |
| | దుంపలు | 119.75 |
| కడూరులో : | కొమ్ములు | 134.00 |
| | దుంపలు | 123.00 |

### జనపనార

| | | |
|---|---|---|
| విజయనగరం : | మొదటిరకం | — |
| | రెండవరకం | — |
| | మూడవరకం | — |
| ఆముదాలవలసలో : | మొదటిరకం | — |
| | రెండవరకం | — |
| | మూడవరకం | — |

## మార్కెట్ సెలవు

హైదరాబాదు, మే 9: ఈరోజు 'అమావాస్య' అయినందున హైదరాబాద్ మార్కెట్‌కు సెలవు.

## మద్రాసు మార్కెట్ వెండి ధరలు

మద్రాసు, మే 9

| | |
|---|---|
| వెండి కిలోగ్రాం | రు. 373-00 |
| వెండి విల్లర్ధర 10 గ్రాములు | రు. 3-75 |

### బంగారం (14 కారెట్లు)

| | |
|---|---|
| 1 గ్రాము | రు. 9.50 |

### నగలబంగారం (22కారెట్లు)

| | |
|---|---|
| 1 గ్రాము | రు. 16.50 |

### వేరుశనగనూనె

| | |
|---|---|
| మద్రాసు గిడ్డంగివద్ద విల్లరగా 100కిలో గ్రాములు రెడి | రు. 411-00 |

### వేరుశనగ కాయలు

| | |
|---|---|
| 80 కిలోగ్రాములు | రు. 151-00 |

### ఆముదం

| | |
|---|---|
| 100 కిలోగ్రాములు | |
| తిరువత్తూరు | రు. 330—00 |

### కొబ్బరినూనె

| | |
|---|---|
| కులన్ | రు. 75—50 |
| ఆలెప్ | రు. 75—00 |
| రాజా | రు. 75—00 |

### వేరుశనగ పిండి

| | |
|---|---|
| 72 కిలోల బస్తా | రు. 48—50 |

## ఉచితంగా 'దారికిన' దుస్తులు ఉదారంగా విక్రయం

నెల్లూరు, మే 8 : బీహార్‌లోని కరువు ప్రాంతాల నగరాలలో చాలా అరికట్టిన విదేశీ వస్త్రాలు దుస్తులు అతి చౌకగా అమ్ముడైపోతున్నాయి. ఇవన్నీ విదేశాల లోని ఉదార సంస్థలు కరువు పీడితుల సహాయార్థం పంపినవి. వీటిని నిర్వాకులు విరుపీడలు ఉచితంగా పుచ్చుకుని ఆ వెంటనే ఒకటి రెండు రూకలకు అమ్మివేసు కుంటున్నారు.

బరోపారోని, ఉత్తర అమెరికాలోని సాంఘిక సంస్థలు, స్వచ్ఛంద సేవా సంస్థలు విరాళంగా పంపుతున్న నైలాన్, టెర్లిన్ దుస్తులు ఉచితంగా పంచి పెట్టబడ టంలోనే, బజారు అంగళ్లకు అవి చేరిపోతున్నాయి.

పాట్నా నగరంలోని పెద్ద దుకాణదారులు గ్రామాలకు తమ ఏజెంట్ లను పంపి చిల్లర డబ్బులకే ఈ దుస్తులను కొని తెప్పించుకుంటున్నారు.

అంతేకాదు. ఈ దుస్తులను అందుకొని నిరుపేదలకు పంచిపెట్టవలసిన సేవాసంస్థలే నేరుగా వీటిని టోకు విక్రయం చేసేస్తున్న సంఘటనలు కూడా ఉన్నాయని తెలుస్తోంది.

# కొత్త జవళి మిల్లుల స్థాపనకు ప్రత్యేక సంస్థ

## త్వరలో ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం: కేంద్రమంత్రి శ్రీ దినేష్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 9 :

నిర్వహణ లోపంగల జవళి మిల్లులను ప్రభుత్వం స్వాధీన పరచు కోనడానికి, కొత్త మిల్లులను స్థాపించడానికి ప్రత్యేక కార్పొ రేషన్‌ను నెలకొల్పందుకు ప్రభుత్వం నిశ్చయించినదని కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నిన్న ఇక్కడ ప్రకటించారు

జవళి పరిశ్రమల సలహా సంఘం సమా వేశంలో ఆయన పై విధంగా చెప్పారు. ఈ సమావేశానికి కేంద్ర కార్మిక మంత్రి శ్రీ శైశుభాయ్ పాఠీ అధ్యక్షత వహించారు.

నిర్వహణ లోపం గల జవళి పరిశ్రమలను స్వాధీనపరచుకుని ప్రభుత్వమే నిర్వహించడానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయ దానికి వీలుగా కూపొందించే బిల్లును వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రవేశ పెడు తున్నట్లు శ్రీ దినేష్‌సింగ్ పేర్కొన్నారు. వాణిజ్య మంత్రి చేసిన ఈ ప్రకటనకు సలహా సంఘం సాధారణ మోదం లభించింది. ఈ చర్యవల్ల వెనులబాటు అశించినంతగా లభించ దని. ప్రస్తుతి దుస్థితికి దారితీసిన కారణా లను మొదట పరిశీలిం చదగిన అవసరమున్నదని యజమానులు అభిప్రాయపడ్డారు.

కొన్ని మిల్లులను స్వాధీనపరుచుకునే ఆలో చన వున్నదున, మూత బడేస్థితిలో వున్న మిల్లుల పరిస్థితిపై సమగ్రంగా దర్యాప్తు జరిపేందుకు ప్రత్యేక కమిటీలు నియమించాలని ఈ సలహా సంఘం సిఫారసు చేసింది. ఇందు నిమిత్తం కేంద్రంలో కూడా త్రైపాక్షిక సంఘాన్ని నియమించాలని సూచించింది.

జవళి పరిశ్రమలో సంక్షోభం తలయెత్తి నందు వల్ల, రిట్రెంచ్‌మెంటు వ్యాపించ కుండా ప్రభుత్వం తగు చర్యలు గైకొనాలని కార్మిక ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

జవళి పరిశ్రమలో సంక్షోభం తలయెత్తిన విషయాన్ని యజమానులు కూడా అంగీక రిస్తూ సంక్షోభానికి మిల్లులమూతకు మేనేజి మెంట్ లోపం కారణం కాదని, ముడినరుకు కొరత, వత్తి ధర పెరుగుదల, పన్నుల భారంపై పట్టు బిగ్గమైన కంట్రోలు, ఎక్సైజు సుంకం పెరుగుదల, మొదలైనవి కారణాలని వివరించారు.

అధిక లాభాలు పొందుతున్న మిల్లులవారు ఎక్కువ ధర చెల్లించడానికి సిద్ధపడుతున్నందు వల్లనే ప్రత్తిధర పెరిగిందని శ్రీ దినేష్ సింగ్ అన్నారు.

## పశ్చిమబెంగాల్ అడ్వొకేట్ జనరల్ రాజీనామా

కలకత్తా, మే 9 : పశ్చిమబెంగాల్ అడ్వొ కేట్ జనరల్ శ్రీ శంకర్‌దాస్ బెనర్జీ రాజీనా మాను రాష్ట్రప్రభుత్వం నిన్నటిరోజు మోదించింది. గత సంవత్సరం ఏప్రిల్‌లో పెంటకటి కాంగ్రెసు ప్రభుత్వం ఆయనను అడ్వొకేట్ జనరల్‌గా నియమించింది.

అడ్వొకేట్ జనరల్‌గా ఎవరిని నియమిం చేది తేలలేదని ముఖ్యమంత్రి శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీ అన్నారు.

# డాక్టర్ లోహియా ప్రకటనలు గర్హనీయం

## ఎస్. సి. ఛటర్జీ, భూపేష్‌గుప్తా విమర్శ

న్యూఢిల్లీ, మే 9 : ఎస్. ఎస్. పి నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా మొన్న చేసిన ఒక ప్రకటనపై ఎస్ సి ఛటర్జీ, భూపేష్ గుప్తా, డాక్టర్ కర్నీసింగ్‌లు విభిన్నాభిప్రాయాలు ప్రకటించారు.

డాక్టర్ లోహియా భారతగల ప్రతిపక్షాలపై బాధ్యతారహితంగా వ్యాఖ్యానాలుచేయడం తనకు దిగ్భ్రమను కలిగించినదని పార్లమెంటులో ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎస్. సి. ఛటర్జీ వివరించారు.

డాక్టర్ లోహియా తమ సమయంలో ప్రకటన చేయడం సంతోషదాయకంగా వున్న దని పార్లమెంటులో మరొక ఇండిపెండెంట్ సభ్యుడు బికనీర్ మహారాజా డాక్టర్ కర్నీసింగ్ వ్యాఖ్యానించారు.

ఒకేవాక్యంగల ప్రకటనను అన్ని ప్రతిపక్షాల వారు అంగీకరించాలని డాక్టర్ లోహియా తన ప్రకటనలో విజ్ఞప్తి చేశారని రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల అభ్యర్థి నెలకొల్పుతత్వరా కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వం పడిపోతే ప్రతిపక్షాలు ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు దృఢనిశ్చయంతో వున్నవని దేశానికి స్పష్టం జేసేందుకు ఏకవాక్యంగల ప్రకటనను కాంగ్రెసేతరపక్షాలు అంగీకారాన్ని పొందడం డాక్టర్ లోహియా ఉద్దేశమని కర్నీసింగ్ పేర్కొన్నారు.

లోహియా విమర్శల చేసిన "ఏకవాక్య ప్రకటనలో ఇలా వున్నది : "కాంగ్రెసు ప్రభుత్వం పతనమైతే, అధికారం చేపట్టడానికి ప్రతిపక్షం సిద్ధంగా వున్నది. ఎందుచేతనంటే ఏ ఒక్క ప్రతిపక్షపార్టీకూడా వచ్చే పదేళ్ళవరకు అధికారంలోకి రాగల అవకాశం లేదుకాబట్టి, ఈ దీర్ఘకాలం వేచివుండటం పెద్ద పొరపాటు. దేశాన్ని గోతిలోకి దింపడమే."

ప్రతిపక్షాలవారు తమ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న కొన్ని సిద్ధాంతాలను విడిచిపెట్టి సమష్టిగా కనీస కార్యక్రమాన్ని రూపొందించు కోవాలని కర్నీసింగ్ సూచించారు.

తమ సిద్ధాంతాలు అమలుపరచేందుకు ఒక పార్టీ అధికారంలోకి రాకపోతే ఆ పార్టీ ప్రణాళిక ఎంత పంచిపెట్టితే మాత్రం ప్రయోజన మేమిటి అని ఆయన ప్రశ్నించారు.

ఇదిలా వుండగా డాక్టర్ లోహియా విడుదల చేసిన ఏకవాక్య ప్రకటన సమయోచితంగా వున్నదని శ్రీ ఎస్. సి. ఛటర్జీ వివరించారు.

ప్రతిపక్షాల ఐక్యత సూత్రాలు విధానా లపై ఆధారపడి ప్రజలకు సేవచేసే దృక్పథంలో వుండాలని శ్రీ ఛటర్జీ నొక్కి చెప్పారు.

కేంద్రంలో స్వతంత్రపార్టీ అధికారంలోకి రావడానికి కాంగ్రెసుగాని లేక ఏ ప్రతిపక్షం గాని అంగీకరించేందుకు సిద్ధంగా లేదన్న వాస్తవాన్ని డాక్టర్ లోహియా గుర్తించినట్లు కని పించడంలేదని, ఈయన మాటిమాటికి దుర దృష్టకరమైన ప్రకటనలు చేయడంవల్ల శ్రీ కోకా సుబ్బారావుకు తీరనిలోని కలుగుతున్న దని శ్రీ ఛటర్జీ వివరించారు.

మీరట్ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా డాక్టర్ లోహియా ప్రకటనను విమర్శిస్తూ నిన్న నాళ ప్రకటన చేశారు. లోహియా, మీరట్ కమ్యూనిస్టులను, సి. ఎస్. పి.ను ప్రత్యేకించి విమర్శించడం గర్హ నీయమని, దీనివల్ల ప్రజాస్వామ్య ప్రతిపక్షం లోని విభేదాలను విని యోగించుకోదలచినవారికి సూయోగం ఏర్పడుతుందని అయన పేర్కొన్నారు.

రాష్ట్రపతి రాజ్యాంగ బద్ధుడైనప్పట్టికా కాక, నియంత అనే భావంలో లోహియా తెచ్చిన సిద్ధాంతం ప్రమాదకరమైనదని అయన పట్ల వ్యక్తిగతంగా గౌరవ భావం వున్నప్పటికీ, ఇటువంటి ప్రకటనను ఉపేక్షించరాదని ఆయన అన్నారు.

కాంగ్రెసును అధికారంనుంచి తొలగించాలన్న విషయంలో ప్రతిపక్షాలలో భిన్నాభిప్రాయాలు లేవని, కాని ప్రస్తుత పరిస్థితిలో రాజ్యాంగ బద్ధంగాను, అధికార పక్షం మెజారిటిని తగ్గించడం ద్వారాను జరగాలిగాని, రాష్ట్రపతి పదవి ద్వారా కాదని శ్రీ భూపేష్ గుప్తా పేర్కొన్నారు.

## ఆకాశవాణికి బదులు 'వానొలి'

### మద్రాసు రేడియో స్టేషన్ పేరు మార్పు

మద్రాస్, మే 9—తమిళనాడులోని ఎ. ఇ. ఆర్. కేంద్రాలు తమ ప్రసారాలలో ఆకాశవాణికి బదులుగా 'వానొలి' అని పేర్కొంటాయి. మద్రాసు, తిరుచి, కోయంబత్తూర్, తిరునల్వేలి "ఆకాశవాణి"ని నిషేధించాలని సమాచార మంత్రి శ్రీమతి సత్యవాణి ముత్తు నిన్న పేర్కొన్నారు.

## శ్రీ కె. సుబ్బారావు మద్రాసు రాక

మద్రాసు, మే 9: రాష్ట్రపతి పదవికి ప్రతిపక్షాలు తమ అభ్యర్థి శ్రీ కె. సుబ్బారావు పేర్లనుంచి నకలుయింబంగా నడవన్ ఎక్స్‌ప్రెస్‌లో నేడిక్కడకు వచ్చారు.

స్టేట్‌పారంపై ఆయన కోసం వేచి యున్న విలేకరులను కలుసుకోవాలికి ఆయన ఇష్టగించలేదు.

రాత్రికి శ్రీ సుబ్బారావు బెంగుళూరు వెళతారు.

## తేజ్‌పూర్‌లో ప్రశాంతత

షిల్లాంగ్, మే 9: తేజపూర్‌లో పరిస్థితి నేడు ప్రశాంతంగా ఉన్నదని అధికారపూర్వకంగా తెలియ జేశారు.

నేటి ఉదయం ఆరు గంటలకు కర్ఫ్యూ సడలించారు. అయితే నగరం అంతటా 144వ సెక్షను అమలులో వుంది. పోలీసు కాల్పులలో నిన్న మరణించిన వారి అంత్యక్రియలు నేడు జరుగుతాయి. పోలీసు దళాలు కాపలా కాస్తున్నారు. గత రాత్రినుంచి ఎట్టి అవాంఛనీయమైన సంఘటన జరుగలేదని పోలీసులు పేర్కొన్నారు. ఒకటి రెండు ప్రాంతాలపై రాళ్ళు రువ్వడం జరిగింది.


తప్పిపోయింది

కొలారు అచ్చమ్మ 70 సంవత్సరముల వయసు, తెలుపు చారు, బోడి తల కలిగి యున్నది. పై 1వ తేదీన తిరుపతి కొండపై నుండి స్థానిమము లేక తప్పిపోయినది. ఆచూకీ తెలిసినవారికి రు 116/—లు బహుమానము. ఈ క్రింది అడ్రసుకు ఆచూకీ తెలుపు ప్రార్థన.

యర్రం వెంకట రామకృష్ణయ్య, ఆల్పోట (పోస్టు), తెనాలి తాలూకా.

లఘు పారిశ్రామికులకు నడవకాలము



హెచ్. ఎం. సి. వెల్డింగ్‌యంత్రములు(ప్లగ్, రెక్టిఫైయర్ స్పాట్‌వర్కర్)ధరలో50% మొదట తెల్పించి, మిగిలినది 3 యేండ్లలో తెల్పించవచ్చును. వివరములకునేడ్రాయండి:

హిందుస్థాన్ మెషిన్ క్రాఫ్ట్
నం.159/160 మూర్‌మార్కెట్, మద్రాస్—1
గమనిక : వర్క్‌షాపు మరియు బాండ్‌సాయంత్రములుకూడా పూర్తిగా లభించును.

లాభదాయకం అధునాతనం అయిన చిన్నతరహా కుటీర పరిశ్రమ కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి.

కొద్ది పెట్టుబడితో పూర్తి కాలికంగాకాని, పూర్తి పరిశ్రమగా కాని లఘుపరిశ్రమ ప్రారంభించ దలచుకున్నవారు "అధునాతన కుటీర పరిశ్రమలు" అన్న తెలుగు గ్రంథాన్ని (రెండవ ముద్రణ) చదవాలి. లాభదాయకమైన లఘు పరిశ్రమలు, ముడిపదార్థాలు దొరుకుచోట్లు, యంత్రాలను వాటి వాడుకలను తెల్పించుకోవడం, లఘుపరిశ్రమలకు ప్రభుత్వ సహాయం పథకాల యొక్క వివరాలు దీన్లో వున్నాయి. 960 పుటలు, 350 బొమ్మలు, గుడ్డబైండ్ ప్రతిదర రూ. 15—50, తపాలా ఖర్చు రూ. 1—85 ఇవి ప్రతులు: ఇంగ్లీష్, మరాఠి రూ. 15—50;హిందీ రూ. 16—00;గుజరాతీ, మళయాళం, తమిళం, కన్నడం రూ 13.

COTTAGE INDUSTRY [NA-48] P.B. 1262 Behind Recruting office, Near Red Fort, Jamuna Road, Delhi-6. Telephone. 262835.



వేసవి సుఖంగా గడపడానికి గణేశ్ డిలైట్ పంకా కొనండి

గణేశ్ డిలైట్ పంకాలు ఒక యూనిట్ ఎలెక్ట్రిసిటీకి చాలా ఎక్కువ గాలినిస్తాయి. డబుల్ బాల్‌బేరింగ్‌తో వున్నందున యీ పంకాలు నిశ్శబ్దంగా పనిచేస్తాయి, దిట్టమైన నిర్మాణం, అందమైన నగిషీ, నున్ని తత్వము, చక్కని అమరిక యిందులో సమన్వయమై వున్నవి. ఏ మాత్రం తప్పులేకుండా పనిచేసేటు నిర్మింపబడిన ప్రతి గణేశ్ డిలైట్ పంకా శతకొండు విధ దశలలో అత్యుత్తమైన పరీక్షలకు గురిచేయబడును. ప్రతి గణేశ్ డిలైట్ పంకాకు నిర్మాణలోపంకై కొండు ఏండ్ల పూచీ నివ్వబడును. డి. జి. ఎస్. & డి. రేటు కంట్రాక్టు గలది.

గణేశ్ డిలైట్ పంకాలు

జి ఎస్ ఎమ్ తయారు

శ్రేష్ఠమైన పనితనమునకు సాటిలేనిది

CRN—408

ది గణేశ్ స్టోర్ మిల్స్ కంపెనీ లో (ఎలెక్ట్రికల్ డివిజన్), 64-65, నజఫ్‌గర్ రోడ్, న్యూఢిల్లీ—15.

సేల్సు డిపో : ది గణేశ్ స్టోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్, నామాలరంగం చౌక్, విజయవాడ—1.

గణేశ్ డిలైట్ పంకాలు ఇండియాలో 5000 డీలర్లు పైగా అమ్ముడువున్నారు.

VOLTAS

సమృద్ధిగా నీరు హెచ్చు పంటలు

తెచ్చుకొనుటకు



ఆంధ్రప్రదేశ్‌లో రకాలవి అమ్మకింద లభ్యమవుతాయి

వాటా సెంట్రిఫ్యూగల్ పంప్‌సెట్‌ను అమర్చుకోండి

మీ పొలములో వాటా సెంట్రిఫ్యూగల్ పంప్‌సెట్‌ను అమర్చుకొంటే సంవత్సరము పొడుగునా నీరు ఎడతెగకుండా, నిశ్చయముగా సరఫరా అవుతుంది. ఈ పంప్‌సెట్‌ను పొదుపుగా నిర్వహించవచ్చును, సులభముగా నడపవచ్చును. మీ అవసరములకు తగినట్లు దీనిని ఎలెక్ట్రిక్ మోటార్ లేక డీసెల్ ఇంజిన్‌తో పాటు కొనవచ్చును.

వాల్టాస్ లిమిటెడ్, మెకానికల్ డివిజన్.

87/డి రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-3.


# భారత్‌లో ఎరువుల పరిశ్రమ అభివృద్ధికి సహాయం

## ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు జార్జి వుడ్స్ హామీ : అశోక్ మెహతాతో చర్చలు

న్యూఢిల్లీ, మే 9 :

నాల్గవ ప్రణాళికా లక్ష్యాలను సాధించేందుకు వీలుగా ఎరువుల పరిశ్రమను అభివృద్ధి చేసేందుకుగల అవకాశాలపై ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు జార్జివుడ్స్, కేంద్ర పెట్రోలియం, రసాయనాల శాఖమంత్రి నిన్న ఇక్కడ చర్చలు జరిపారు.

ఈ చర్చలలో శ్రీ జార్జి వుడ్స్, శ్రీ అశోక్ మెహతాతోపాటు, కేంద్రంలో సహాయ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, పెట్రోలియం, రసాయనాలశాఖ కార్యదర్శి శ్రీ పి. ఆర్. నాయక్‌లు కూడా పాల్గొన్నారు. చర్చలు రెండు గంటలసేపు జరిగాయి.

భారత్‌లో ఎరువుల అవసరాలు, ఉత్పత్తి పెంచ మొదలైన అంశాలను గురించి శ్రీ అశోక్ మెహతా జార్జివుడ్స్‌కు వివరించారు.

అంచనాలు వాస్తవికంగా వున్నవా లేక అతిశయోక్తిగా వున్నవా అనే విషయంపై కొంత సేపు చర్చజరిగింది. అంచనాలను శుద్ధిగా పరిశీలించవచ్చునని ఈ చర్చలలో అంగీకరించారు.

ప్రభుత్వ రంగంలోని ఎరువుల ఫ్యాక్టరీలకు ప్రపంచ బ్యాంకు సహాయం చేసే విషయమై కూడా చర్చించారు. బ్యాంకు విధానాన్ని పునస్కరించుకుని ఈ విషయాన్ని పరిశీలిస్తామని జార్జివుడ్స్, అశోక్ మెహతాకుహామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

భారత్‌లో ఎరువుల పరిశ్రమలను ప్రైవేట్ రంగంలోగాని, లేదా విదేశ పెట్టుబడుల సహకారంతోగాని అభివృద్ధిపరచడంవల్ల ప్రపంచ బ్యాంకు ఆసక్తితో వున్నదని ఆయన తెలిపారు.

ప్రైవేట్‌రంగంలోవున్న గుజరాత్, కోట ఎరువుల ఫ్యాక్టరీలవంటి కొన్ని ఫ్యాక్టరీలు అభివృద్ధిచెందడంవల్ల సంతృప్తి ప్రకటించారు.

ఎరువుల పరిశ్రమరంగం పరిస్థితిని — మొత్తంగా పరిశీలిస్తే ఆశాజనంగానే వున్న దని, అయినప్పటికీ చేయవలసినది ఇంకా చాలా కలదని వుడ్స్ పేర్కొన్నారు.

అమోనియాను దిగుమతి చేసే విషయంలో విదేశ సహకారం సమస్యపై శ్రీ అశోక్‌మెహతా మాట్లాడుతూ, దేశప్రయోజనాలకు అనుగుణమైనదైతే ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలించగలదని జార్జి వుడ్స్‌తో చెపారు.

అమోనియా, ఇతర ఎరువులను దిగుమతి చేసుకునే విషయంలో భారత ప్రభుత్వం అనుసరిస్తున్న సముచిత విధానంపట్ల జార్జివుడ్స్ సంతృప్తి ప్రకటించారు.

బొంబాయి సమీపంలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపించేందుకు కొంతకాలంవరకు 30 నుంచి 40 లక్షల డాలర్ల విలువచేసే అమోనియాను దిగుమతిచేసే ప్రతిపాదనపై ప్రభుత్వం తుది నిర్ణయం చేయవలసి వున్నది. బొంబాయి సమీపంలో ఎరువుల ఫ్యాక్టరీని సంయుక్తంగా [illegible] కెమికల్స్ సంస్థలు ఖరుదుకు వచ్చాయి.

ఇదిగాక ఇంకా ఏడుచోట్ల ఎరువుల ఫ్యాక్టరీల స్థాపనకు ప్రైవేట్ సంస్థలనుంచి ప్రతిపాదనలు వచ్చినవని, వీటిపై ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకొనలేదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

## హిందువులందరికీ మంత్రోపదేశం

### కామకోటిపీఠ జయేంద్ర సరస్వతి స్వామి ప్రకటన

విజయవాడ, మే 8 : హిందువులో ఏ వర్ణంవారైనాసరే స్నానంచేసి తడి బట్టలతో శుచిగా వస్తే ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు మంత్రోపదేశం చేస్తామని ఈ రోజు రాత్రి యిక్కడ 1వ టవునులోని కొత్త పేట చౌకులో జరిగిన బహిరంగ సభలో శ్రీ కంచికోటిస్వామి జగద్గురు శంకరాచార్య చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామివారి చరణాపతారులు శ్రీ జయేంద్ర సరస్వతి స్వామివారు ప్రకటించారు.

పాయంత్రం 4 గంటలకు భగవన్నామాన్ని వెయ్యి పర్యాయాలు వ్రాసిన వారికి ఆశీస్సులతోపాటు భగవత్ విగ్రహాన్ని బహూకరిస్తామని కూడా శ్రీ స్వామివారు ప్రకటించారు.

కృష్ణా బల్లారీలో పల్లెపల్లెల్లోను, గ్రామ గ్రామంలోను ధర్మ ప్రబోధం చేయాలనే ఉద్దేశంతో యీనాడు శ్రీ జయేంద్ర సరస్వతి స్వామివారు కృష్ణా బల్లారి ధర్మప్రచార పోషక సంఘానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమం త్వరలోనే విస్తృతంగా జరగటానికి మొదట్లో కొంత కాలం పటం తాలూకు ఎద్దుబండి, ఒక పందితురు, ఒక మైకు, ఒక టెంపురికార్డరు, ఒక ఫిలిం ప్రొజెక్టరు లున్నగలవని కూడా స్వామివారు వాగ్దానం చేశారు.

ఈ సంస్థానికి శ్రీయుతులు పల్లాది వెంకట కుటుంబరావు (అధ్యక్షులు), కందూరి సుబ్రహ్మణ్యం (కార్యదర్శి), హనకొండ కాశీ విశ్వనాథం (కోశాధికారి), విశ్వనాథ సుబ్రహ్మణ్యం (సభ్యుడు), పిల్లూరి గోవిందస్వామి మొదలియార్ (సభ్యుడు)గా నిర్ణయించ బడ్డారు.

శ్రీ కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి ప్రార్థనలో కార్యక్రమం ప్రారంభమయింది. రెంటాల గోపాలకృష్ణ ప్రాణాయామం పఠించారు. శ్రీ కందూరి సుబ్రహ్మణ్యం సంఘ ఆశయాలను, విధులను వివరించారు.

## మావో భృత్యులతో వ్యతిరేకుల ఘర్షణ

### పలువురి మృతి: చైనాలో లీషావో మావోల పోరాటం కొనసాగింపు

టోక్యో, మే 9 :

చైనాలో మావో అనుయాయులకు, వ్యతిరేకులకు రక్తపాతంతో కూడిన పోరాటాలు ఘోరంగా కొనసాగుతూనే వున్నాయని, పెకింగ్ గోడ పత్రికల ఆధారంగా జపాన్ విలేఖరులు పంపుతున్న వార్తలు వివరిస్తున్నాయి.

కమ్యూనిస్టుపార్టీ అధినేత అయిన మావోకు ప్రముఖ నాయకులందరూ మద్దతు ఇస్తున్నట్లు కొన్ని వర్గాలలో ప్రదర్శనలో వెల్లడి అవుతూ వున్నాయి. కాని, లీషావోకి అనుయాయులు, బలగం యింకా వున్నారు దాంతో విదర్శనగా, గత గురువారం మధ్యచైనాలోని 'చెంగ్‌చా' నగరంలో జరిగిన రక్తపాతపూర్వకాలలో 24గురు మావో యిస్టులు హతులైనారు. కనీసం 400 మంది క్షతగాత్రులైనారు.

తుంగ్‌కింగ్ అనేచోట ఒక 'ఫెర్రీ' విరిగి మునిగిపోయినందువల్ల కనీసం 2 వందల మంది మావో అనుయాయులు మరణించారు.

ఇది యిట్లా వుండగా విన్న అధ్యక్షుడు లీషావోపై కొత్తగా కొన్ని ఆరోపణలు చేయబడ్డాయి. అతను మార్క్సిజాన్ని, లెనినిజాన్ని తోసిరాజని ప్రజల సార్వభౌమాధికారాన్ని కాదన్నాడనే ఆరోపణలు పార్టీ "రెడ్‌ఫ్లాగ్" పత్రిక ప్రముఖంగా ప్రకటించింది. ఈ సంపాదకీయాన్ని పార్టీ సూత్రాలేపబడి రెడ్ గార్డ్‌లు గతరాత్రి పెకింగ్‌వీధుల్లో పూరేగింపులు జరిపారు.

'మావోస సూక్తులు' అనే చిన్న పుస్తకంలో నుంచి లీషావోకు సంబంధించిన పేరాలు వ్యాపారు ఎత్తివేయబడ్డాయి.

ఇది యిట్లా వుండగా ఫిబ్రవరి 1966 నాటి తిరుగుబాటుకుట్ర గురించి తరచేమీ తెలియదని చౌఎన్‌లై అన్నట్లు తెలుస్తోంది.

గతమాసం 28 వ తేదీనాడు చౌఎన్‌లై ఇట్లా అన్నట్లు రెడ్‌గార్డు విద్యార్థులు చెప్తున్నారు.

లోగడ తిరుగుబాటు కుట్రవార్త ప్రచారంలోనికి వచ్చినప్పుడు పెకింగ్ మేయర్ ఇందు నిమిత్తం ఆపర నిల్వలను పుంచాడన్న ఆరోపణపై, విద్యాత్మకమైన బాబాలుగల ప్రజలు యిట్లా అనుమానించబడుతోనారని, వివర్తస్థితిలో అవసరానికిగాను ఆపారనిల్వలను మేయర్ పుంచాడని కూడా అనుకోగల అవకాశాలున్న

## ఢిల్లీలో శృంగేరి జగద్గురువులు

న్యూఢిల్లీ, మే 9 : శృంగేరి పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్య పరమపరిపాట్ యాత్రను ముగించుకుని నిన్న సాయంత్రం ఇక్కడకు వచ్చారు. భక్తులను ఆశీర్వదించారు. రేపటినుంచి ప్రారంభం కానున్న శంకర జయంతి సందర్భంగా వారు ఇక్కడకు విచ్చేశారు.

ఢిల్లీ పురజనుల తరపున మేయర్ హన్స్ రాజ్ గుప్తా స్వాగతం చెప్పారు.

కేంద్ర సీటీ పారుదల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు శ్రీ వి. కె. మాట్రోత్ర తదితరులు కూడా ప్రసంగించారు.

ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయి ఈనెల 6 వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర ఎక్సైజ్ సుంకాల కలెక్టర్ల మహాసభలో ప్రసంగించారు

## నెల్లూరు తపాలా ఉద్యోగుల యూనియన్

నెల్లూరు, మే 8: అఖిల భారత తపాలా శాఖ సమాఖ్య తరగతి ఉద్యోగుల యూనియన్, నెల్లూరు శాఖ వార్షిక సమావేశ సభ శ్రీ ఎల్. వి. రాజేశ్వరం అధ్యక్షతన నిన్న జరిగింది.

శ్రీ రాజేశ్వరం నూతన కార్యవర్గ ఎన్నిక జరుపు నిర్వహించారు.

కార్యవర్గం అధ్యక్షుడుగా శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు. కార్యదర్శిగా యూనియన్ అభ్యర్థి శ్రీ జయరామారావు, అధికార అభ్యర్థి శ్రీ రామారావుపై తీవ్ర మైన పోటీలో 71—64 ఓట్ల తేడాతో గెల్చారు. ఈ క్రింద వారు సహాయ కార్యదర్శులుగా ఎన్నికయారు. శ్రీయుతులు ఎస్. గోపాలకృష్ణయ్య, ఎస్. గోపాల్, వై. రామారావు, కె. రామచంద్రుడు, కె. దశరథి శర్మ కోశాధికారిగా శ్రీ ఎస్. కె. చింతేపల్లి ఎన్నికయారు. సహాయ కోశాధికారి: శ్రీ పి. నాదముని, ఆర్గనైజింగు కార్యదర్శి శ్రీ శివ రామకృష్ణ.

యూనియన్ బహిరంగ సమావేశానికి డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ సి. రాధాకృష్ణ గాంధి ప్రారంభోత్సవం చేశారు. 200 మంది ఉద్యోగులలో 150 మంది హాజరయారు.

శ్రీయుతులు ఆర్. వి. రాజశేఖరం, ఎస్. వి. సుబ్రహ్మణ్యం, ఎస్. జయరామారావు, కె. రంగనాథ కులు, ఎస్. శ్రీరాములు, రంగనాథం ప్రసంగించారు.

## రాజస్థాన్‌లో కామం 9,500 లగ్రామాలలో

జైపూర్, మే 9: రాజస్థాన్‌లోని 32,240 గ్రామాలలో 9500 గ్రామాలు కామానికి గురయినవని రాష్ట్ర కామ నివారణ సహాయక శాఖ వారు ప్రచురించిన లేఖ ననుసరించి తెలుస్తున్నది.

1967—68 వర్తమాన సంవత్సరంలో సహాయ కార్యక్రమాలకింద ఎనిమిది కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. కామానికి గురయిన గ్రామాలలో 45 లక్షల జనాభా వుంది.

1966—67 లో కామ నివారణకు సంబంధించిన సహాయ కార్యక్రమాలకింద రాష్ట్ర ప్రభుత్వం 12 కోట్ల రూపాయలు వెచ్చించింది. అందులో ఎనిమిది కోట్ల రూపాయలు రోడ్ల నిర్మాణానికి వెచ్చించడం కూడా జరిగింది.

## సమాజాభివృద్ధి కార్యక్రమాల వైఫల్యానికి కారణం

### కార్యక్రమాలగూర్చి తెలియనివారికి వాటిని అప్పజెప్పటమేనని జయప్రకాశ్

వారణాసి, మే 8 : ప్రజల అవసరాలు, సమాజాభివృద్ధి కార్యక్రమాలకు అనుగుణంగా నమూనాభివృద్ధి కార్యక్రమాల అమలుకు పూనుకోవడమే వీటి వైఫల్యానికి కారణమనికూడా కాశీ విద్యాపీఠంలో సమాజాభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల పాత్ర అనే అంశాలపై జరిగిన సదస్సులో ప్రసంగిస్తూ శ్రీ జయప్రకాశ్ పేర్కొన్నారు.

వేలాది సమాజాభివృద్ధి కార్యకర్తలు గ్రామాలకు వెళ్లి, గ్రామీణుల ఆలోచనా ధోరణిని మార్చటానికి, సమాజాన్ని మార్చటానికి ప్రయత్నం చేస్తేనే ఈ కార్యక్రమాలు జయప్రదం కాగలవు. ఈ అభిప్రాయంతోనే స్వారాజ్యం తరువాత కాంగ్రెసును రద్దుచేసి లోక్ సేవక్ సంఘ ఏర్పాటుచేయాలని మహాత్మా గాంధి సూచించారని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

గ్రామాలలో సమాజంపట్ల నిజమైన గౌరవ భావం ఇంకా తయారుకాలేదు. గ్రామీణ సమాజంలో తగు మార్పులు తీసుకురాకుండానే పంచాయితీరాజ్యంలో కొంతమేరకి అధికారాలు దత్తం చేయబడినవి. అభివృద్ధి కార్యక్రమాలపేరిట వారికి నిధులు అప్పగించడంతో అధికారంకోసం పెనుగులాట ప్రారంభమైనది. అనేకచోట్ల గ్రామాలలో జరిగిన కొట్లాటలకు రాజకీయపార్టీలే కారణమని సర్వోదయ నాయకుడు పేర్కొన్నారు.

ఒక్క గుజరాత్‌లోతప్ప దేశంలో మరెక్కడా సమాజాభివృద్ధి కార్యక్రమం జయప్రదం కాలేదనుకూడా శ్రీ జయప్రకాశ్ నారాయన్ ప్రకటించారు.

—:o:—

## మంత్రుల ప్రవర్తన నియమావళి

### శ్రీ నంబూద్రిపాద్ వివరణ

తిరువేంద్రం, మే 8 : మంత్రుల ప్రవర్తన నియమావళి రూపొందుతున్నదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నిన్న పేర్కొన్నారు.

పార్టీస్థాయిలో మంత్రులందరూ నియమావళి పరిశీలన జరుగుతున్నది. ఐక్యసంఘటన సమన్వయ సంఘంద్వారా ఈ పరిశీలన జరుగుతున్నది. ఈనెల 12వ తేదీన జరుగనున్న సమన్వయ సంఘం సమావేశంలో నియమావళికి తుదిరూపం ఇస్తాం జరుగగలదని శ్రీ నంబూద్రిపాద్ ఆశాభావాన్ని వ్యక్తపరచారు.

మంత్రుల ఆస్తివివరాలను ప్రకటించడానికి మాత్రమేకాక ఆ ప్రకటనను అమలుచేయడానికి కూడా ఏర్పాట్లు ఉంటాయని శ్రీ నంబూద్రిపాద్ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ చెప్పారు.

శాసనసభ్యుల విషయంలో కూడా తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.

చట్టబద్ధమైన ప్రాథమిక నియమావళిలోని కొన్ని అంశాలను కలుగచేయవలసిన అభిప్రాయాన్ని వ్యక్తపరచారు.

## ద్రవ్యవిధానంపై రిజర్వు బ్యాంకుకు అధికతడుపు

### భట్టాచార్యసూచన: ద్రవ్యోల్బణం వల్ల ధరలస్థిరీకరణ అసాధ్యమౌతున్నదని వివరణ

కలకత్తా, మే 8 : లోటుదారీ ఆర్థిక విధానం పరిమాణాన్ని నిర్ణయించే చొరవ రిజర్వు బ్యాంకుకు ఉండి ఉన్నట్లయితే, ధరల స్థిరత్వాన్ని దెబ్బతీస్తున్న ప్రస్తుతి ద్రవ్యోల్బణ పరిస్థితి బహుశా నివారింపబడి వుండేదని, రిజర్వు బ్యాంకు గవర్నరు శ్రీ పి. సి. బట్టాచార్య నేడిక్కడ అన్నారు.

లోటుదారీ ఆర్థికవిధానాన్ని ఆర్థిక వ్యవస్థకు తగు స్థోమతు సమకూర్చగల అవసరం గాకాక, ద్రవ్యోల్బణానికి దారి తీయని అన్ని ఆర్థిక వనరులూ అయిపోయిన తర్వాత చేపట్టే ఆర్థిక విధానంగా ప్రభుత్వం పరిగణిస్తున్నందున ప్రస్తుతపరిస్థితి ఉత్పన్నమైనదని ఆయన పేర్కొన్నారు.

'పరపతి విధానం, అభివృద్ధి' అన్న అంశంపై ఆర్థిక విషయాల అధ్యయన బృందం సమావేశంలో ప్రసంగిస్తూ, భవిష్యత్తులో తాను తైకొనే చర్యల విషయంలో ద్రవ్యోల్బణానికి దారితీయని విధానాన్ని అనుసరించాలని ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ఆయన ప్రస్తావించారు. పరపతి విషయంలో ప్రైవేటురంగంపట్ల సరళ ఉదారంగా ఉండటం సాధ్యం కాగలదన్న భావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

వర్తమాన ఉత్పత్తి అవసరాల దృష్ట్యా ఆర్థికవ్యవస్థకు అవసరమైన దానికన్నా అధికమైన ద్రవ్య విస్తరణగా లోటుదారీ ఆర్థికవిధానం తయారైనప్పుడు అది దేశానికి హానికరం కాగలదని ఆయన చెప్పారు.

పబ్లిక్ ఋణాలవల్లగాని, ప్రైవేటు ఋణాలవల్లగాని ఆర్థిక వ్యవస్థకు అవసరమైనదానికన్నా అధికమైన ద్రవ్యం చెలామణిలోకి వస్తే ధరల స్థిరత్వం దెబ్బతినటం అనివార్యమవుతుందని శ్రీ భట్టాచార్య చెప్పారు.

ప్రభుత్వరంగ కార్యకలాపాలను రిజర్వు బ్యాంకు క్రమబద్ధం చేయగల స్థితిలో లేదు గనుక, ప్రైవేటు రంగానికి కూడా స్వేచ్ఛ నివ్వాలనటం ద్రవ్యోల్బణ సమస్యకు పరిష్కారం కాజాలదని ఆయన అన్నారు.

ప్రైవేటురంగంపై పెక్కు నిర్బంధాలు ఉన్న మాట నిజమేనని అంగీకరిస్తూ, అయితే ప్రస్తుత పరిస్థితులలో ప్రైవేటు రంగం కార్యకలాపాలవల్ల ద్రవ్యం సరళ విస్తరణపై నిర్బంధాలు ఉండరాదని కాక, ఈ రంగాన్ని మరింత ఉదారంగా చూసేందుకు వీలుగా ప్రభుత్వ రంగాన్ని జాగ్రత్తగా క్రమబద్ధం చేయాలని కోరవలసి వున్నదనిఆయన చెప్పారు.

ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం ఉత్పత్తిని పెంచడానికి ఎంత ముఖ్యమో, ద్రవ్య అవసరం తగ్గించటానికి అంతే ముఖ్యమని శ్రీ భట్టాచార్య ప్రకటించారు.

---

జెనీవా, మే 7 : ప్రపంచ విపణిని మరింత ఉదారంగా విస్తృతంచేసే ధ్యేయంతో ఐరోపా విపణి రాజ్యాలకు అమెరికాకు మధ్య ఇప్పుడు ప్రారంభమయిన చర్చలలో కొంత ఆశాజనకమైన సూచనలు కనుపడుతున్నట్లు అభిజ్ఞవర్గాలు వెల్లడి చేశాయి.


భద్రాచలం - శ్రీ గోపాలకృష్ణ కళామందిరంలో

ఏ. వి. ఎమ్. వారి

లేత మనసులు

100 వ రోజు

లేతమనసులు చిత్రమును ఆదరించి, భద్రాచలంలో 100 రోజులు విజయవంతంగా ప్రదర్శించుటకు కారకులైన పురజనులకు, థియేటరు యజమానులకు యివే మా కృతజ్ఞతాభినందనలు

విజయవాడ. తేదీ 10 5-67

ఏ. వి ఎమ్ లిమిటెడ్,
అనిల్ ప్రభాస్ ఎంటర్‌ప్రైసెస్,
నవయుగ ఫిలింస్.


## బీహారు కరువుకు మూలకారణం

### — ఇరిగేషన్‌మంత్రి ఆరోపణ

జమ్షెడ్‌పూర్, మే 8 : బీహారులో పూర్వపు ప్రభుత్వాలు ఇరిగేషన్ పనుల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చూపించిందునే నేడు దారుణమైన దుర్భిక్షానికి బీహారు గురికావలసివచ్చిందని ఇరిగేషన్ మంత్రి శ్రీ చంద్రశేఖర్ సింగ్ నేడు ఆరోపించారు.

జమ్షెడ్‌పూర్ సమీపంలోని సింగూ అనే గ్రామంలో జరిగిన బహిరంగసభలో శ్రీ సింగ్ ప్రసంగిస్తూ ప్రజలు వోటించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు, ఇంతకాలంగా రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికి కృషి చేశామని అబద్ధాలు చెప్పి, ప్రజలను మోసగించాయని అంటూ ఇలా అన్నారు:

"1956 లో కేవలం 54 లక్షల రూపాయలు వ్యయం అయ్యే గండక్ ప్రాజెక్టును ఉత్తర బీహారును వ్యత్యాసం చేయగల ప్రాజెక్టును కాంగ్రెసు ప్రభుత్వం గత పదకొండు సంవత్సరాలుగా విస్మరించింది. ఈ నాడు ప్రాజెక్టుకు కోటిరూపాయలకు మించిన ఖర్చు అవసరం అవుతున్నది. దానిని బట్టి కాంగ్రెసు ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని అర్థం చేసుకోవచ్చు."





ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది

లైఫ్‌బాయ్ తో స్నానము మీకు అత్యంత ఆరోగ్యవంతమైన హాయి గొలుపుతుంది. లైఫ్‌బాయ్‌లో ఉత్తమమైన సబ్బులో వుండ వలసిన అన్ని సుగుణములే గాక ఇంకా ఎన్నియో వున్నవని మీకు తెలిసికొందురు.

లైఫ్‌బాయ్ మురికిలో గల క్రిములను కడిగి వేస్తుంది

'హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

ఆంధ్ర-L.31-140



నేడే

50

వ, రోజు

ఆద్యంతము అబాలగోపాలాన్ని అలరిస్తున్న అత్యద్భుత చిత్రం

కథలో కథనంలో నవ్యత్వం
ప్రతిపలుకులో చరిత్రాత్మక సంఘటనలను -
ప్రతిపాటలో అమందానందాన్ని కలిగిస్తూ
ప్రజారంజకంగా మున్నెన్నడు కనివిని యెరుగని
"వికాన్డ్ బ్రేక్" కలెక్షన్లతో తెలుగు చలన చిత్ర
రంగంలో అన్నివిధాల అపురూప చిత్రంగా శ్లాఘింప
బడుతున్న గొప్ప జానపద చిత్రరాజం...

విశ్వశాంతి వారి

కంచుకోట

నిర్మాత U. విశ్వేశ్వరరావు, B.Sc;
దర్శకత్వం C.S. రావు, B.A (Litt)
సంగీతం... K.V. మహాదేవన్

డిస్ట్రిబ్యూటర్స్ :-
ఆంధ్ర.. జోతీపిక్చర్స్
వైజాం.. వాణీ ఫిలిమ్స్
సీడెడ్.. జయలక్ష్మీ పిక్చర్స్
గుంటూరు జిల్లా.. విశ్వశాంతి
డిస్ట్రిబ్యూటర్స్-విజయవాడ
నెల్లూరు జిల్లా.. మాధవి పిక్చర్స్
(జోతీ పిక్చర్స్ డివిజన్)
మైసూరు..
సదరన్ మూవీస్,
బెంగుళూరు.

RAMDAS.K

నిర్వహణ.. T.P. మహారథి · కెమెరా.. G.K. రాము · కళ.. కృష్ణారావు · కూర్పు.. R. హనుమంతరావు · నిర్వహణ.. K. రాధాకృష్ణ